

SREE DEENA POSHAKA SAMAJAM - YANAM.
CENTENARY - 1908 - 2008

## ప్రభోధిని.. స్ఫూర్తి.. దీప్తి..










Complied by
**Ponugumatla Vishnumurthy**
2-7-16, Golagabathula St., YANAM - 533 464.
Ph. 0884-2321435, Cell : 94410 91176



**With Best Wishes : Meera Tourist Home - Yanam.**



Printed at Tirumala Publications - 0884-2343454, 99485 98966


శ్రీ దీన పోషక సమాజము, యానాం
శతవార్షికోత్సవం
1908 - 2008

# ప్రభోధిని





సంకలన కర్త :
**పొనుగుమట్ల విష్ణుమూర్తి**
సంపాదకులు - జనమిత్ర - వీక్లీ
అధ్యక్షులు - భారతీయ దళిత సాహిత్య అకాడమీ
పుదుచ్ఛేరి విభాగం
యానాం - 533 464.

## 21-12-2008 నాటికి అంబేద్కర్ నగర్ గ్రామ పెద్దలు

| | |
|---|---|
| 1. గౌ॥ కోరూడి ఆదినారాయణ | ప్రధాన గ్రామ పెద్ద |
| 2. గౌ॥ శ్రీ జల్లి రాఘవేంద్రరావు | సహాయ పెద్దలు |
| 3. గౌ॥ శ్రీ గిడ్డి శ్రీహరి | ,, |
| 4. గౌ॥ శ్రీకొంకే శివ ప్రసాద్ | ,, |
| 5. గౌ॥ శ్రీ పాము వీరబాబు | ,, |

కోశాధికారి : గౌ॥ శ్రీ ఎడ్ల బాల సుబ్రహ్మణ్యం

ధర్మకర్త : గౌ॥శ్రీ రొక్కం నాగేశ్వరరావు

## శ్రీ దీన పోషక సమాజ కార్య వర్గం

| | |
|---|---|
| 1. గౌ॥ శ్రీదుగ్గదూర్తి అప్పారావు | అధ్యక్షులు |
| 2. గౌ॥ శ్రీ రేవు బాబూ రావు | ఉపాధ్యక్షులు |
| 3. గౌ॥ శ్రీ కొర్మాటి జార్జి ఆశీర్వాద రావు | కార్యదర్శి |
| 4. గౌ॥ శ్రీ దడాల నాగారావు | కోశాధికారి |

**సభ్యులు:-**

1. గౌ॥శ్రీ దొండపాటి వెంకటేశ్వరరావు
2. గౌ॥శ్రీ యాళ్ళ గణేశ్వరరావు
3. గౌ॥శ్రీ కోరాపు కామేశ్వరరావు
4. గౌ॥శ్రీ జిత్తుక దినేష్ బాబు
5. గౌ॥శ్రీ పంతగడ భాస్కరరావు

శ్రీ

# దీనపోషక సమాజము

యానాం

స్థాపితం : 1930

1948 - 53 సంవత్సరముల చర్య

అ ధ్య క్షు లు

***Monsieur SALA GEORGES***
***Administrateur De la F.O.M.***
(ఫ్రెంచి యానాం)

కా కి నా డ
మాస్టర్ మన్ ముద్రాశాల యందు,
ముద్రింప బడియె.
1953

# ముందుమాట

## "సమాజమే నా ఇల్లు"

శ్రీ దీనపోషక సమాజం స్థాపించి నేటికి 100 సంవత్సరములు పూర్తి గావడం గొప్ప అనుభూతైన విషయం.

చంద్రునికో నూలు పోగులా మన చరిత్రకు అద్దంపట్టే ఈ సంపుటాన్ని మీ ముందుకు తీసుకుని రావడం నా కర్తవ్యంగా భావిస్తున్నాను.

"చరిత్ర తెలియని వాడు - చరిత్ర సృష్టించలేడు"అని మన నిజ రక్షకుడు బాబా సాహెబ్ గా డా॥ బి. ఆర్.అంబేద్కర్ వక్కాణించారు. అందుకే మన గ్రామ ఘన చరిత్ర తెలుసు కుందాం. చరిత్ర సృష్టించే ప్రగతిని సాధిద్దాం.

1948 - 1953 సంవత్సరాల మధ్య జరిగిన శ్రీ దీనపోషక సమాజం చరిత్రను ఆనాటి కార్య వర్గం ఒక చిన్న పుస్తక రూపంలో తీసుకొచ్చారు. ఆ చిన్న పుస్తకంలో ఎంతో గొప్ప చరిత్ర దాగి ఉంది. దాని ప్రాధాన్యత ఈనాటికి ఎంతో కనిపిస్తుంది. ఆనాడు బర్మాలో చిరుద్యోగి అయిన నాతండ్రి పొనుగుమట్ల తాతయ్య సమాజానికి ఎనిమిది అణాలు చందా ఇచ్చినట్లు ఆ చిన్న పుస్తకంలో చూచి పులకించి పోయాను. నాలాగే,, మన గ్రామములో ఎందరో పూర్వీకుల గురించి తెలుసు కోవడానికి 1953లో ముద్రించిన పుస్తకాన్ని నేను ఇప్పుడు మరోసారి, ఒక కామా కూడా తీయకుండా ఉన్నదున్నట్లు తిరిగి ముద్రించాను. పుస్తకానికి మాత్రం క్రొత్త శీర్షిక రూపొందించాను.

అంతే గాక మన గ్రామస్తులు, పిఠాపురం మహారాజా హైస్కూలు రిటైర్డు హెడ్ మాష్టారు (కాకినాడ) ప్రముఖ అంబేద్కర్ వాది,రచయిత అయిన పాము రామమూర్తి గారు వ్రాసిన తూర్పు గోదావరి జిల్లా ఆది ఆంధ్ర ప్రముఖుల జీవిత చరిత్రలను 1974లో తాళ్ళరేవు శాసన సభ్యులు సాధనాల సత్తిరాజుగారు, ముఖ్య మంత్రి జలగం వెంగళరావు గారి చేత కాకినాడలో ఆవిష్కరింపజేసారు. ఆ సభకు నేను హాజరయ్యాను. ఆ తరువాత రామ్మూర్తి గారు మన గ్రామ ప్రముఖుల సంక్షిప్త జీవిత విశేషాలను పొందు పర్చుతూ ఒక పుస్తకం కూడా వ్రాసారు. ఆయన ఈవిషయం కొంకే నేరుళ్ళ గార్కితెలియ పర్చారు. నేరుళ్ళ గారు ఆ పుస్తకాన్ని ప్రచురించడానికి ఒక కమిటీని నియమించారు. ఈకమిటీ కార్యవర్గంలో శ్రీ గంటి

...దీపించాం, అధ్యక్షులు, శ్రీకాంత్ నేరుకళ్ళ, కార్యదర్శి, శ్రీ బుస్సి సూరన్న, కోశాధికారి, శ్రీ జిత్తుక పెంటమూర్తి, శ్రీ చెలికృష్ణారావు, శ్రీ దున్నా శ్రీరాములు, శ్రీ మోహన ...హాలక్ష్మి, శ్రీ వరాల మహాలక్ష్మి, శ్రీ పి.వెన్నయమూర్తి సభ్యులుగా ఉన్నారు. ముంగగొబ్బెల ...ంగిశెట్టి గారు విరాళము బొంబాయి నుండి పంపినారు. మిగిలిన మన గ్రామంలో ...ందాలు ప్రోగుచేసి, పుస్తకం కాకినాడలో ముద్రించి, సమాజంలో దాని ...విష్కరించి, రామూర్తి గారిని సన్మానించి, రూ॥ 2000/- పర్సు బహూకరించారు. ముద్రణ తదితర కార్యక్రమాన్ని నేనే చక్క బెట్టాను. ఆ పుస్తకం పేరు **"ఆది ఆంధ్ర ...బోధము"** ఈపుస్తకాన్ని రచయిత గంగిశెట్టి గారికే అంకితం ఇచ్చారు. ఈ గ్రంధంలో మన గ్రామములో పుట్టి పెరిగిన ప్రముఖుల జీవితాలు చాలా సంక్షిప్తంగా అందులో ప్రచురించారు. ఈ 100 సంవత్సరాల సందర్భంగా జరుపుకుంటున్న ...ఉత్సవాల ఈ తరం వారు -గత తరం వారిని జ్ఞప్తికి తెచ్చుకోవటం ఎంతైనా అవసరం ...ంది. అందుకే ఆ గ్రంధాన్ని కూడా యధావిధిగా అనుబంధంగా చేర్చాను. ఇంకా ...జీవించి ఉన్నవారి జీవిత విశేషాలను నాకు తెలిసినంతవరకు పొడిగించాను. ఆ పుస్తకంలో లేని నేటి తరం నాయకుల సంక్షిప్త జీవిత విశేషాలను కూడా అనుబంధంగా చేర్చాను.

మన గ్రామ చరిత్రను శ్రీ దివసోమ్యక సమాజ చరిత్రను తెలియచేయుచున్న ఈ రెండు చిన్న పుస్తకాలను ఒక సంకలనముగా తీసుకొచ్చాను. దీనిని పొనుగుమట్ల వారి కుటుంబము తరుపున ప్రచురించి, మన గ్రామస్థులందరికి ఉచితా భక్తిగా ఉచితముగా పంపిణీ చేయాలని తలంచాను.

మన గ్రామములో 200 సంవత్సరాల మన పూర్వీకుల, శ్రీ దిన సోమక సమాజం చరిత్రలు రెండు ఒకే సంకలనములో మన చేతిలో ఉండటం, నేటి తరానికి ఎంతైనా స్ఫూర్తి దాయకం కాగలదని ఆశించుచున్నాను. మీ తాత ముత్తాతలు చేసిన సేవలు చూచి తరించండి. మాతన స్ఫూర్తితో సమాజ సేవకు అంకితం కాగలరని ఆశిస్తున్నాను. అదే ఈ పుస్తక ప్రచురణలో గల పరమార్థం.

ఈ శీర్షకకు ***"సమాజమే నా ఇల్లు"*** అని పేరు పెట్టాను. నాకు నీడనిచ్చింది. నా బాల్యం గడిపింది, చదువు చెప్పింది, మాట నేర్పింది. మనిషిగా బ్రతకమంది నా సమాజం. అదే శ్రీ దినసోమ్యకసమాజము. ఆటా, పాటా అన్నీ ఇక్కడే నేర్చుకున్నాను. అందుకే ఈ సమాజము నా జీవితపు అభివృద్ధిలో ముడిపడి ఉంది. దిన పత్రికలు పుస్తకాలు చదవడం నేర్పింది ఈ సమాజమే. ఆ పత్రికలు ఆ పుస్తక భండాగారము

రసింహం, అధ్యక్షులు, శ్రీకొంకే నేరుళ్ళు, కార్యదర్శి, శ్రీ బచ్చు సూరన్న, కోశాధికారి, శ్రీ జిత్తుక సాంబమూర్తి, శ్రీ చెల్లేకృష్ణారావు, శ్రీ దున్నా శ్రీరాములు, శ్రీ మోకా మహాలక్ష్మి, శ్రీ వర్ధాల మహాలక్ష్మి, శ్రీ పి.విష్ణుమూర్తి సభ్యులుగా ఉన్నారు. మొలగజ్జెల గంగిశెట్టి గారు విరాళము బొంబాయి నుండి పంపినారు. మిగిలింది మన గ్రామంలో చందాలు ప్రోగుచేసి, పుస్తకం కాకినాడలో ముద్రించి, సమాజంలో దానిని ఆవిష్కరించి, రామూర్తి గారిని సన్మానించి, రూ॥ 2000/- పర్సు బహూకరించారు. ముద్రణ తదితర కార్యక్రమాన్ని నేనే చక్క బెట్టాను. ఆ పుస్తకం పేరు **"ఆది ఆంధ్ర ప్రబోధము"** ఈపుస్తకాన్ని రచయిత గంగిశెట్టి గారికి అంకితం ఇచ్చారు. ఈ గ్రంధంలో మన గ్రామములో పుట్టి పెరిగిన ప్రముఖుల జీవితాలు చాలా సంక్షిప్తంగా అందులో ప్రచురించారు. ఈ 100 సంవత్సరాల పండుగ జరుపుకుంటున్న శుభవేళ ఈ తరం వారు -గత తరం వారిని జ్ఞప్తికి తెచ్చుకోవడం ఎంతైనా అవసరం ఉంది. అందుకే ఆ గ్రంధాన్ని కూడా యధావిధిగా అనుబంధంగా చేర్చాను. ఇంకా జీవించి ఉన్నవారి జీవిత విశేషాలను నాకు తెలిసినంతవరకు పొడిగించాను. ఆ పుస్తకంలో లేని నేటి తరం నాయకుల సంక్షిప్త జీవిత విశేషాలను కూడా అనుబంధంగా చేర్చాను.

మన గ్రామ చరిత్రను శ్రీ దీనపోషక సమాజ చరిత్రను తెలియు జేయుచున్న ఈ రెండు చిన్న పుస్తకాలను ఒక సంకలనముగా తీసుకొచ్చాను. దీనిని పొనుగుమట్ల వారి కుటుంబము తరుపున ప్రచురించి, మన గ్రామస్తులందరికి ఉడతా భక్తిగా ఉచితముగా పంపిణీ చేయాలని తలంచాము.

మన గ్రామములో 200 సంవత్సరాల మన పూర్వీకుల, శ్రీ దీన పోషక సమాజం చరిత్రలు రెండు ఒకే సంకలనములో మన చేతిలో ఉండడం, నేటి తరానికి ఎంతైనా స్పూర్తి దాయకం కాగలదని ఆశించుచున్నాను. మీ తాత ముత్తాతలు చేసిన సేవలు చూచి తరించండి. నూతన స్పూర్తితో సమాజ సేవకు అంకితం కాగలరని ఆశిస్తున్నాను. అదే ఈ పుస్తక ప్రచురణలో గల పరమార్ధం.

ఈ శీర్షికకు ***"సమాజమే నా ఇల్లు"***అని పేరు పెట్టాను. నాకు నీడనిచ్చింది. నా బాల్యం గడిపింది, చదువు చెప్పింది, మాట నేర్పింది. మనిషిగా బ్రతకమంది నా సమాజం. అదే శ్రీ దీనపోషకసమాజము. ఆటా, పాటా అన్నీ ఇక్కడే నేర్చుకున్నాను. అందుకే ఈ సమాజము నాజీవితపు అభివృద్ధితో ముడిపడి ఉంది. దిన పత్రికలు పుస్తకాలు చదవడం నేర్పింది ఈ సమాజమే. ఆ పత్రికలు ఆ పుస్తక భండాగారము

నన్ను ఒక జర్నలిస్టుగా తీర్చి దిద్దింది. ఒక సంఘ సేవకుడిగా మలిచింది. చదువుకోడానికి విద్యుత్ దీపం ఇచ్చింది. మేజాబల్ల కుర్చీ ఇచ్చి ధీటుగా కూర్చునే అర్హత నాకిచ్చింది. అందుకే అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పుడూ సమాజం నాఇల్లు అనుకుంటాను. నాకేగాదు. నాలాంటి వారెందరికో సమాజం ఒక సుందర స్వప్నం.

ఇటువంటి శ్రీ దీనపోషక సమాజ చరిత్ర గొప్పతనం గురించి మనకంటే ఇతరులకే ఎక్కువ తెలుసు. నాలుగేళ్ళ క్రితం ఫ్రాన్స్ నుండి ఒక యూనివర్శిటీ ప్రొఫెసర్ నాకు లేఖ వ్రాస్తూ, శ్రీ దీనపోషక సమాజం గురించి వాకబు చేసారు. ఆ తరువాత ఆయనే ఆంగ్లంలో ఒక గ్రంధం విడుదల చేసారు.

దానిపేరు The Telugu's of Yanam and Masulipatnam from French Rule to Integration with India'' దాని రచయిత పేరు జె.బి.పి.మోరే. గ్రంధం ఖరీదు రూ 595/-. ఇది గొప్ప చారిత్రాత్మకమైన గ్రంధం. ఈ గ్రంధము లో మన గ్రామ పూర్వీకుల గురించి 80 వ పేజీలో ఈ క్రింది విధముగ లిఖించడబడినది.

"విద్యా ఆవశ్యకతను ప్రచారం చేయడానికి ఏస్వచ్ఛంద సంస్థ లేదు. కానీ సమాజంలో దిగువ కులాలకు చెందిన సభ్యులతో నిర్వహించబడుతున్న శ్రీ దీన పోషక సమాజం వారు యానాం మాలపల్లిలో కాశి రామన్న, అతని స్నేహితులు ముఖ్యంగా మద్దాల వెంకట రెడ్డి, దున్నా కుటుంబీకులు, ఒక పాఠశాలను స్థాపించారు. ఈ సంఘములో అత్యధిక సభ్యులు రంగూన్ వెళ్ళి అక్కడ విద్య నేర్చుకుని , ఇక్కడకు వచ్చి యానాంలో విద్యా ప్రచారానికి నడుం కట్టారు. దీని వలన సమాజంలో అణిచివేతకు గురైన వర్గాలు చదువుపట్ల ఆసక్తిని కనబర్చుతున్నారు. ఇది చాలా పెద్ద మార్పుకు పునాది వేయగలదని" ఆనాడే ఆ గ్రంధములో వ్రాసారు. ఇదే పేజీలో అప్పటి సామాజిక అసమానతల గురించి ఆ విధముగా వ్రాసారు.

"దిగువ కులాల వారిని గ్రామాలలో నడవనిచ్చేవారు కారు. బర్మాడ్రస్సులు ధరించిన నిమ్న జాతుల్ని రానిచ్చేవారు కారు. దీనికి వ్యతిరేకంగా నిమ్నజాతులు చాలా సార్లు సవర్ణహిందువులపై దాడి చేసిన సంఘటనలు" ఈ పుస్తకములో పేర్కొన్నారు. అలాగే శ్రీ దీనపోషక సమాజంలో తరచుగా పెద్ద సమావేశాలు, ఆహ్వాన సభలు, జరుగుతుండేవని ఆ గ్రంధములో పేర్కొన్నారు. అప్పట్లో యానాంలో గుర్తింపు పొందిన నిమ్నజాతి నాయకులుగా కమిడి వెంకట సుబ్బయ్య ,గుర్రపు వెంకటరత్నం, పాము రామమూర్తి ,దున్నా వెంకట రత్నం (తండ్రి చిన నాగయ్య) దున్న నాగారావు దడాల రమణయ్యలను పేర్కొంటూ ఆ గ్రంధములో లిఖించారు.

ఇంకో ఆసక్తి కరమైన విషయం -అది రాజకీయానికి సంబంధించిన ముఖ్య అంశాన్ని కూడా ఈ పుస్తకంలో పేర్కొన్నారు. అది జనవరి 17,1897 న యానాంలో జరిగిన జనరల్ కౌన్సిల్ ఎన్నికలలో అక్రమాలు జరిగినట్లు కూనంరెడ్డి సుబ్బారాయుడితో కలసి నిమ్నజాతి నాయకులు నందికి పొట్టిగాడు, పువ్వుల సత్తిగాడు, అడ్మినిస్ట్రేటర్ కోర్టులో కేసు వేశారు. దడాల సత్తెయ్య మాలపల్లి నుండి పోటీకి దిగినట్లు ఆ గ్రంధం 102 వ పేజీలో లిఖించబడినది. మన ఊరు పూర్వీకులు ఫ్రెంచ్ కాలమునుండే రాజకీయ రంగంలో ఉన్నట్లు చరిత్ర చెబుతుంది. యానాం మున్సిపాలిటీకు దున్న వెంకటరత్నం ,కమిడి వెంకట సుబ్బయ్య మరియు గుర్రపు వెంకటరత్నం రిజర్వేషన్‌లు లేని రోజులలో మేయర్లు చేసి వారి సత్తా చూపారు. ఇలా చాలా అనేక ఫ్రెంచ్ పుస్తకాలలో శ్రీ దీనపోషక సమాజం చరిత్ర ఘనంగా లిఖించబడినది. ముఖ్యంగా పుదుచ్చేరి విద్యాధికారి సిరిల్ ఆంథోనీ వ్రాసిన "గెజిటీర్ ఆఫ్ ఇండియా" వాల్యూం-1, 358 వపేజీలో మన సమాజం గురించి, భారత ప్రభుత్వం గొప్పగా వ్రాస్తూ "నిమ్న జాతులు వారి పిల్లల చదువు కొరకు మట్టి భవనాన్ని నిర్మించారు. ఆ తరువాత శ్రమదానంతో, దాతల చందాలతో ఫ్రెంచ్ ప్రభుత్వం ఇచ్చిన రు.2000/-గ్రాంటుతో నూతన భవనాన్ని నిర్మించి దానిని 25 అక్టోబరు 1950న ప్రారంభించినట్లు లిఖించారు."ఇది గెజిటీర్ లో ప్రచురించారు.

అందువలన 100 సంవత్సరాల శ్రీ దీనపోషక సమాజ చరిత్రకు మన గ్రామ ప్రజలు నిజవారసులు. మన పూర్వీకుల వారసత్వాన్ని, పౌరుషాన్ని నిలబెట్టి వారిని గౌరవించడం నేటి తరం యొక్క కనీస ధర్మం. ఈ గ్రంధం మీకు స్ఫూర్తి నిచ్చి భవిష్యత్తుకి పునాది కాగలదని ఆశించుచున్నాను. అందుకే ప్రస్తుత సమాజ కార్యవర్గ అధ్యక్షులు శ్రీ దుగ్గుదూర్తి అప్పారావు పదవీ కాలంలో ఈ శతవార్షికోత్సవాన్ని మనం జరుపుకోవడం మిక్కిలి ఆనందదాయకమైన అంశము. కార్యవర్గ కమిటీకి నా కృతజ్ఞతలు.

ఈ గ్రంధ ప్రచురణలో నాకు చేదోడు వాదోడుగా నిలచిన మిత్రులు, ప్రముఖ సంపాదకులు, రచయిత, కవి, విమర్శకులు, అయిన డా॥వేదుల శ్రీరామ శర్మ (శిరీష) గార్కి మిక్కిలి కృతజ్ఞతలు. టైపు సెట్టింగు చేసిన మిత్రులు శ్రీ మారుతీ సత్యనారాయణ గార్కి- గ్రంధాన్ని ఎంతో అందంగా ముద్రించి సకాలములో అందించిన సాహిత్య పోషకులు శ్రీ తిరుమల ప్రింటర్స్ యజమాని వివేక్ గారికి నా కృతజ్ఞతలు.

ఈపుస్తక ప్రచురణ ఆలోచన వచ్చినప్పటి నుండి నాకు చేదోడు వాదోడుగా ఉంటూ, నేను ఢిల్లీలో ఉన్నరోజులలో సహితం ప్రింటింగు పనులు చూస్తూ ఎంతో సహకరించిన కొంకే శివ ప్రసాద్‌కు కూడా నా కృతజ్ఞతలు.

ఈ పుస్త క ప్రచురణ కొరకు ఎవరి నుండి ఎటువంటి ఆర్ధిక సహాయము స్వీకరించలేదు. కానీ నా సతీమణి సుగుణ కొంతసొమ్మును సమకూర్చింది. అందుకు ఆమెకు నా కృతజ్ఞతలు.ఈ గ్రంధాన్ని చదివి ఉత్తేజితులు కాగలరని ఆశిస్తూ.........

ఇట్లు

**21-12-2008** మీ భవదీయుడు

**యానాం.** పొనుగుమట్ల విష్ణుమూర్తి



బుద్ధం శరణం గచ్ఛామి !

సంఘం శరణం గచ్ఛామి ! !

# శ్రీ దీనపోషక సమాజము

## యానాం

(స్థాపితం :1930)

కార్యనిర్వాహక వర్గము

| | |
|---|---|
| మ.రా.శ్రీ జనిపల్లి వేంకట్రావుగారు | అధ్యక్షులు |
| డాక్టరు మోర్త ఆదినారాయణగారు | ఉపాధ్యక్షులు |
| మ.రా.శ్రీ కొంకే నేరుళ్ళు గారు | కార్యదర్శి |
| మ.రా.శ్రీ గెల్లా శ్రీనివాసరావుగారు | కార్యాలోచనసభ్యులు |
| మ.రా.శ్రీ పెయిల సూర్యనారాయణగారు | " |
| మ.రా.శ్రీ ఎడ్ల ముత్యాలు గారు | " |
| మ.రా.శ్రీ మోకా మహలక్ష్మి గారు | " |
| మ.రా.శ్రీ గుర్రపు సత్తిరాజుగారు | " |
| మ.రా.శ్రీ దుగ్గుదూర్తి మీరయ్యగారు | " |

## సమాజ ముఖ్యోద్దేశములు

1. శాఖోన్నతికిని జ్ఞానమునకును మూలంబగు విద్యాభివృద్ధి హరిజనశాఖకు వ్యాపించునటుల వలయు ప్రయత్నములు గావించుట.
2. ప్రతి మానవునకును ఈశ్వరోపాసన మవసరము కావున,ప్రార్థనయొక్క ప్రాముఖ్యత ప్రజలకు బోధించుట.
3. జాతీయ పరిస్థితుల గూర్చి వలయు సమయములందు సభలు గావించి తద్వారా గవర్నమెంటువారికి నివేదించుట.
4. నిర్భాగ్యులైన జాతీయులకు,కూడిన సహాయ మొనర్చుట.



## కీ.శే. మొసలి వెంకట స్వామిగారు

(సంఘ స్థాపకులు)

# శ్రీ దీనపోషక సమాజము

## యానాం

## (స్థాపితం:1930)

యానాంపురవాసులకును, ఆదిఆంధ్రనాయకశిఖామణియునగు కీ॥శే॥మొసలివెంకటస్వామిగారు, రంగూన్‌పురమున స్వజాతీయ సేవానిమగ్నులై 1908సం॥ శ్రీసుభిక్షసంపదాభివృద్ధి సమాజమును, దీనపోషక సమాజమను నామమునకు మార్చిరి. ఇట్టి సంస్థ నొకటి స్వగ్రామమగు యానాంపురములో స్థాపించి జాతీయ సేవ జేయవలయుననెడి యభిలాష వారికుండెడిది. కాని యా సంకల్పము నెరవేరకమున్నే వారు దివంగతులైరి. వారి యనంతరము రంగూన్‌లోయున్న సంఘీయులు యువకసోదరులను ప్రోత్సహించి కడు శ్రద్ధతో ప్రత్యేక విరాళములు ప్రోగుచేసి 1930 సంవత్సరమున ఈ సమాజమును నెలకొల్పిరి. అందు కీ॥శే॥ మద్దాల వెంకటరెడ్డి, ప్రస్తుత ఉపాధ్యక్షులగు డాక్టరు మోర్త ఆది నారాయణ గార్లు ముఖ్యులు, రంగూను స్వగ్రామ, స్వజాతీయుల ఆదరాభిమానముల వల్ల గత 23సంవత్సరముల నుండి,యీ సమాజము చేయు అమోఘసేవను గాంచిన మహానీయులలెల్లరు దీనిని బోలు సంస్థ ఉభయగోదావరు లయందెచ్చటను లేదని గీర్తించియుండిరనిదెలుపుటకెంతయుగర్వించు చున్నారము.

ప్రథమమున నీ సంఘము చిన్నదిగా మట్టి గోడలతో గట్టబడెను. తదుపరిఇటుకచే విశాలభవనము నిర్మించుటకు మెంబరులెల్లరు ఉద్దేశించి, దీనిని 1948 సంవత్సరమున పడగొట్టి, అప్పటికి చేతనున్న రు.300తోను, ఫ్రెంచి గవర్నమెంటువారు భవన నిర్మాణమునకు మంజూరు చేసిన రు.2000తోను 1948సం॥న శ్రీపిఠాపుర మహారాజావారి దివాన్ శ్రీకోకాశివనాథశాస్త్రిగారి ధర్మహస్తములతో శంఖు స్థాపన మహోత్సవమును, ది.25-10-1950 సంవత్సరమున శ్రీ ఫ్రెంచి గవర్నర్ Monsieur A.Menard దొరవారిచే నూతన గృహ ప్రవేశ మతివైభవముగా జరిపించి, నేటివరకు భవన నిర్మాణమునకు మాశక్తినంతయు వినియోగించితిమి. ఈసమాజము1933వసంవత్సరమున ఫ్రెంచి గవర్నమెంటువారిచే రిజిష్టరు చేయబడెను.మాకు అన్ని విధములదోడ్పడి రిజిష్టరు చేయించిన Yanam Administrator, Mr. Paul Tomasini దొరవారి యొక్కయు కీ॥శే॥ బెజవాడ బాపనయ్య

నాయుడు గారియొక్క సహాయము మరువరానిది.గృహ నిర్మాణమునకు ప్రత్యేక విరాళముల నొసగితోడ్పడిన ధర్మదాతల నామములను విరాళ పట్టికలో సూచించితిమి.

## ధర్మ పాఠశాల

సమాజము స్థాపితము నాటినుండియు, నిర్వహింపబడు చున్న ధర్మపాఠశాలలో ప్రస్తుతము 70 మంది బాలబాలికలకుతెలుగు, ఫ్రెంచి, ఆంగ్ల భాషలు 1-వ ఫారము వఱకు నేర్పబడుచున్నవి. గాన నిమ్న జాతీయాభిమానులగు శ్రీ ఈలి వాడపల్లి గారిచే నడుపబడుచున్న వాల్మీకాశ్రమము నందును,కాకినాడలో యున్న హరిజన హాస్టలువారునూ, శ్రీ మోకా మీరయ్యగారిచే నడుపబడుచున్న గౌతమీ హాస్టలువారును మా సమాజమునతయారైన బాలబాలికలకు తమతమ హాస్టలులో స్థానమొసంగ ప్రార్థించుచున్నారము.

## పుస్తక భాండా గారము

ఇందు 700 ఆంధ్ర, ఆంగ్ల గ్రంధములు సేకరింపబడినవి.ఫ్రెంచి పాఠశాల ప్రధానోపాధ్యాయులు (Delegue) శ్రీ గిరిలక్ష్మీ నారాయణ గారు, వారి ఉపాధ్యాయ వర్గము, పెక్కంద్రు అగ్ర జాతీయుల సోదరులు భాండాగారమును వారివారి శక్తి కొలది పోషించుచున్నారు. ప్రస్తుతము కొన్ని దిన, వార పత్రికలు, పక్షమాస సంచికలు భాండాగారమున అలంకరించు చున్నవి, నూతన భవన నిర్మాణము పూర్తియైనది. గాన, మున్ముందు భాండాగార మభివృద్ది చేయుటకు ప్రయత్నములు జరుగు చున్నవి.గాన పత్రికాధిపతులు,గ్రంధకర్తలువారి పత్రికలు, గ్రంధములు ఉచితరీతి నొసంగినచోశాశ్వత కృతజ్ఞులమై యుండగలము.

## ప్రార్థన సమాజము

సమాజ మందిరమున ప్రతి ఆదివారం బాలబాలికలు, పెద్దలుఉదయం 7 గంటలకు సమావేశమై 8గంటలవఱకుయేకేశ్వరోపాసన సల్పుచుందురు.

## మెంబర్ల సంఖ్య

సంఘ శ్రేయోభివృద్దిని కోరి సహాయ పడుచుండిన వారి సంఖ్య రంగూన్ నందును, యానాము నందును, యితరస్థలము లందును 112మంది మెంబర్లు గలరు.

## ప్రచారము

ప్రతి సంవత్సరము డిశంబరు,జనవరి నెలలలో సమాజ మెంబర్లు సామీప్య

గ్రామములకు బోయి భజనలమూలముగను,హరి కథలమూలముగను సంఘాభివృద్ధిని గూర్చియు, పరమాత్మ ప్రార్థనావసరమును గూర్చియు ప్రచారము సలుపు చున్నారు.

## నాటక శాఖ

సమాజికులచే నీతిదాయకములగు కొన్నిడ్రామాలు అతి నైపుణ్యముగా ప్రదర్శింపబడెను. ఇకముందు, యీశాఖోన్నతికి యేర్పాట్లు జరుగుచున్నవి.

## మహాత్ముల సందర్శనము

ఎడ్మినిస్ట్రేటర్లు Mr. Pontonier, Mr. Volrin జడ్జీలు Mr. Samoul, Mr. Pouroushottam, వరద భాదితుల దిలకింప నేతించిన ఫ్రెంచిండియా గవర్నర్ Mr. J.Moiseet, యానాం పురపాలక సంఘాధ్యక్షులు ఫ్రెంచిండియా శాసన సభ్యులుగనుశ్రీ మద్దింశెట్టి సత్యానందం, కనకాల తాతయ్యగార్లు, నూతన భవనము గృహప్రవేశ సందర్భము లో శ్రీగవర్నరు గారు దర్శించిరి.

## సన్మానములు

ప్రొఫెసరు Dounna Vincataratnam(B.S.&C.A.P) ఫ్రెంచి, Ministers Doctoor Andre, Mr. Muttu Koumarappa Rediar,. ఇంజనియర్ Coll, ఎడ్మినిస్ట్రేటరు Mr. Michel,అడ్వకేటు Mr. Latour గార్లను సమాజము తరుపున సన్మానించడమైనది. 15 ఆగష్టు 1953 సం॥ ఉపద్రవమైన వరద వెల్లువలో20 జాతీయ సంసారములకు 15 దినములు సమాజము ఆశ్రయమిచ్చినది.

## సానుభూతి

ది.1-2-48 తేదీని మహాత్మాగాంధి స్మారక సభ యానాం శ్రీ వెంకటేశ్వర హాలులో ఎడ్మినిస్ట్రేటర్ Mr. Drouin దొరగారి ఆధిపత్యమున జరిపించి మా సానుభూతిని టెలిగ్రాము ద్వారా పండిత జవహర్‌లాల్ నెహ్రూ గార్కి తెలియజేయడమైనది.

మహాత్ముని సప్తాహము కూడా సమాజికులచే జరిపించడమైనది. సంఘ సేవకులును, సమాజమునకు చిరకాలము కార్యాలోచన సభ్యులుగా నుండిన కీ॥శే॥ కాసి తాతయ్యగారి అకాలమరణమునకు సమాజము తరుపున వారి కుటుంబమునకు సానుభూతి నందజేయడమైనది.

నూతన భవన నిర్మాణమునకు రు 2000/- మంజూరు చేసి యిచ్చిన శ్రీ ఫ్రెంచి గవర్నమెంటు వారికిని, శ్రీకామిశెట్టి వర ప్రసాద పరశురాం నాయుడు గారి వల్ల మా సమాజము నకు పరిచయులై ఫ్రెంచి గవర్నమెంటువారిచే రు 2000/- మంజూరు చేయించుటకు కృషిసల్పి తోడ్పడిన Minister Dr. Andre గారికిని శ్రీ పరశురాం నాయుడు గారికిని, మూడు సంవత్సరములు రాత్రి ధర్మ పాఠశాలకు గ్రాంటు నొసంగిన శ్రీ ఫ్రెంచి గవర్నమెంటు వారికిని, సమాజము స్థాపింపజేసి, సంఘభారము వహించి, నూతన భవన నిర్మాణము నకు యెక్కువ ప్రోత్సాహ మిచ్చి తోడ్పడిన రంగూన్ స్వజాతీయ సోదరులకును సమాజస్థాపన నుండి నూతన భవన నిర్మాణము నకు మమ్ముల బురి కొల్పి, యెక్కువ సహాయ కారిగ నున్న శ్రీఉంగరాల కొండలరాయుడుగారికిని, మా ఆహ్వానము ప్రేమతో నంగీకరించి శంఖుస్థాపన మహోత్సవము జయప్రదముగా జరిపించిన శ్రీ కోకాశివనాథశాస్త్రిగారికిని,నాటిసభకధ్యక్షతవహించిన వహించిన Administrator Mr.Pontonneir దొరగారికిని, ఆహ్వాన మానందముగా నందుకొని నూతన గృహ ప్రవేశ మహోత్సవ మతి జయప్రదముగా జరిపించిన శ్రీ ఫ్రెంచి ఇండియా గవర్నరు Mr. A.Menard దొరవారికిని, రంగూన్ ఆది ఆంధ్ర నాయకులలో నగ్రగణ్యులు, సంఘసేవా దురంధురులైన కీ॥శే॥ శ్రీ పాము వీరన్న గారి కుమారుడు తండ్రి యాశయము లవలంభించి మాకన్ని విధముల సహకారిగనున్న శ్రీ పాము ప్రసాదరావు గారికిని, సుమారు లక్ష యిటుక కాల్చుటకు సరిపోవు కలపను పురపాలక సంఘమునుండి మంజూరు చేయించిన తాత్కాలిక మేయరు శ్రీ దున్నా వెంకటరత్నము గారికిని, పురపాలకసంఘము వారికిని, ఇటుక కాల్పించుటలోను, భవన నిర్మాణపనులలోను శ్రమపడక దోడ్పడిన యువక సోదరులకును, స్వంత పనులను సహా మానుకుని, భవన నిర్మాణము పైనెక్కువ శ్రద్ధ పుచ్చుకొని పని దాదాపు పూర్తి చేయించిన కార్య నిర్వాహక వర్గము వారికిని, ప్రత్యేకముగ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ జనివిల్లి వెంకట్రావు,కొంకే నేరుళ్ళగార్లకును, ధనరూపముగాను, వస్తురూపముగాను విరాళములిచ్చిన దాతలకును, చందాలనిచ్చి పోషించుచున్న చందాదారులకును, ప్రతి సంవత్సరము ధనుర్మాసములో భూపాల కూటముద్వారా కొంత ధనము సేకరించి యిచ్చుచున్న మెంబర్లుకును, ముఖ్యముగా బాల బాలికలకు , భూపాలకూటమున కనువగు పాటలు కూర్చి బాల బాలికలకు ఉత్సాహము కలిగించుచున్న ఆది ఆంధ్రకవి శ్రీగెల్లా శ్రీనివాసరావుగారికిని,

సంఘమునకు సంబంధించిన అవసర వ్రాతపనులు ఫ్రెంచి భాషకు తర్జుమాయేసి యిచ్చుచున్న నిమ్న జాత్యాభిమానులు శ్రీగిరి లక్ష్మీనారాయణ, కామిశెట్టి బలరాం, మహమ్మద్ రజాక్, మహమ్మద్ వల్లీ, నందన్ గార్లకును, ధనుర్మాసంలో భూపాలకూటము నాహ్వానించి, బాలబాలికలకు అల్పాహార విందు లొసంగి, మమ్ములను అన్ని విధముల సత్కరించుచున్న మహనీయులకును, ముఖ్యముగా కీ॥శే॥ ధూళిపూడి సుబ్బారావు గారి కుటుంబమునకును, ఒక కిరసనాయిలుడబ్బా నుచితముగా మునిసిపల్ నుండి రాత్రి ధర్మపాఠశాలకు నిప్పించిన మేయర్ శ్రీమద్దింశెట్టి సత్యానందము గారికిని , సమాజమందు నడుపబడు ధర్మపాఠశాలకు ఉపాధ్యా యులుగా నుండి, ఉచిత విద్య గఱపిన శ్రీ ములగజ్జెల గంగిశెట్టి, కొరమాటి సుదర్శనరావు,ఎలమంచిలి నాగభూషణం కొంకే వీరన్న, జనిపల్లి వెంకట్రావు, కొంకే నేరుళ్ళు గార్లకును, నూతన భవన నిర్మాణమున కత్యవసర సమయ మందు రు 300/- అప్పుగా నిచ్చి తోడ్పడిన ఆది ఆంధ్ర పరపతి సంఘము వారికిని, మా గ్రంధాలయమునకు జ్యోతి, శెట్టిబలిజ, నవజీవన, ధర్మసాదని పత్రికల నుచితముగా పంపుచున్న పత్రికాధిపతులకును, ప్రతి సంవత్సరము మా భూపాలకూటమునకు వాడుకొను హార్మోనియం ఉచితముగా నిచ్చుచున్న శ్రీ మోకా పద్దరాజు గారికిని రంగూన్‌లో ఈ సమాజమునకు శ్రమకోర్చి శ్రద్ధతో చందాలు వసూలు చేయుచున్న శ్రీపులపుకూర సుబ్బారాయుడు, కోరూడి అచ్చయ్య, మోకా చినవెంకన్న గార్లకును, కష్టమనక, రేయింబవళుఉత్సాహముతో విరాళములు వసూలు చేసి. ఉచితసేవ చేసిన అభిమానులకును, ఈ సమాజముద్వారా పంపబడిన విద్యార్థులను తమతమ హాస్టళ్ళలో సంతోషముతో చేర్చుకుంటున్న వాల్మీకా శ్రమాధిపతి శ్రీ ఈలి వాడపల్లి గారికిని, గౌతమీ హాస్టలు అధిపతి శ్రీ మోకా మీరయ్యగారికిని, భవన నిర్మాణమునకుగాను చెరియొక వెయ్యేసి ఇటుక లిచ్చిన శ్రీ ధూళిపూడి లక్ష్మయ్య, కానూరి సీతారామయ్యగార్లకును, చెరియొక 500 ఇటుక యిచ్చిన శ్రీ ధూళిపూడి సత్తిరాజు, కోలా నారాయణరావుగార్లకును, ఇంకను మా కనేక విధముల సహాయపడుచున్న మహనీయులకును, మా మన: పూర్వక కృతజ్ఞతాభివందనము అర్పించుచున్నారము.

## ముగింపు

అనుభవజ్ఞులగు విద్యాధికులచే జాతీయసేవచేయు ఆది ఆంధ్ర సంస్థలలో దీనిని బోలు సంస్థ మరొకటి ఉభయ గోదావరులలో లేదనిచెప్పుట యతిశయోక్తి

కాదు, 1930 సం॥న రు.300/- సేకరించి మట్టిగోడలతో ప్రారంభించి నేటికి సుమారు పదివేల రూప్యముల ఖరీదుచేయు నీ విశాలభవనమును స్వజాతీయుల యొక్కయు, శ్రీ ఫ్రెంచి గవర్నమెంటు వారి యొక్కయు అగ్ర జాతీయాభిమానులయొక్కయు, తోడ్పాటు వలన పూర్తి చేయ గలిగితిమి. భవనమునకు శేషించిన పని పూర్తి చేయుటకును బాండాగారాభివృద్ధికి, పాఠశాలకు వలయు పరికరములకును యింకను రు2000/- కావలయును. విరాళములు వ్రాసి చెల్లించని మహనీయులు దయచేసి వారి వాగ్దానములు క్రియారూపమున దాల్పించి, జాతీయ సేవలో మాకు ద్విగుణోత్సాహము కలుగజేయ ప్రార్థించుచున్నాము. మూడు సంవత్సరములు శ్రీ ఫ్రెంచి గవర్నమెంటు వారు పాఠశాలకు గ్రాంటు నిచ్చి తదుపరి నిలుపజేసిరి. ప్రజా ప్రతినిధులగు శ్రీ మద్దిశెట్టి సత్యానందం , శ్రీ కనకాల తాతయ్యగార్లు సదరు గ్రాంటును యధా ప్రకారముగ మంజూరు చేయించిగలందులకు ప్రార్థించుచున్నాము. పెక్కు వత్సరములనుండి స్వగ్రామస్థులు కలలు గంటున్న భవనం నేటికి స్థిరపడినందులకు పరమేశ్వరునికి మా జోహార్లు. దూర దేశమందున్న రంగూన్ స్వజాతీయసోదరులు సంఘాభివృద్ధికి చూపుచున్న ప్రేమ, భక్తి అపారము, శ్లాఘనీయము. వారికి సకలఐశ్వర్యములు పరమేశ్వరుడు ప్రసాదించుగాక! ఇంతవఱకు భవన నిర్మాణ కార్యములలో పూర్తిగా నిమగ్నులమైనందున సమాజముఖ్యోద్దేశములు గొన్నింటిని నెరవేర్పముందంజె వేయజాలనందులకు చింతిల్లుచున్నాము. అగ్రజాత్యాభిమానులు స్వజాతీయసోదరులు యీ సమాజము యెడ వారికి గల అనురాగములను పెంపొందించి మాకెక్కువ ప్రోత్సాహ మిచ్చి సహాయము చేయ వినయపూర్వకముగా ప్రార్థించుచున్నాము.

ఇట్లు
కార్యాలోచన సభ్యుల
అనుమతిని
**కొంకే నేరెళ్ళు**
గౌరవ కార్యదర్శి.

శ్రీ దీనపోషక పమాజ మెంబర్లు --------- రంగూన్



(1వవరున) కె,అచ్చియ్య, జె.ధనరాజు,జి.వీర్రాజు.యం.సుబ్బారావు
(2వవరున) బి.పైడితల్లి, జి.సుబ్రహ్మణ్యం, పి.వెంకన్న,యం.చినవెంకన్న
జి. రంగారావు, యం.తాతయ్య, జి.నరపింహమూర్తి,
(3వవరుస) డి.సుబ్బారావు, పి,సుబ్బారావు, జి.రామమూర్తి, యం.మరిణియ్య, కృష్ణారావు, పి.వెంకటరెడ్డి,
బి.అప్పలస్వామి, సి.హెచ్.శ్రీనివాసరావు

శ్రీ దీనపోషక సమాజ కార్యవర్గము ------ యానాం



(1వవరుస)యడ్ల ముత్యాలు, కొంకే నేరుళ్ళు, జనపల్లి వెంకట్రావు.మోర్త ఆదినారాయణ.
గెల్లా శ్రీనివాసరావు.(2వవరుస) దుగ్గుదూర్తి మీరయ్య,
పెయిల సూర్యనారాయణ గుర్రపు సత్తిరాజు మోకా మహాలక్ష్మి.

## శ్రీసమాజ నూతన భవన నిర్మాణమునకు విరాళము లొసగిన వారి నామములు

| | |
|---|---|
| శ్రీ ఫ్రెంచి గవర్నమెంటువారు | రు 2000 |
| శ్రీ ఉంగరాలకొండలరాయుడుగారు | 200 |
| శ్రీదివాన్‌కోట కాశీవిశ్వనాధ శాస్త్రిగారు | 150 |
| శ్రీ పాము ప్రసాదరావుగారు | 150 |
| శ్రీ Dr. T.Aandre Garu | 50 |
| శ్రీ Adteur Mr.Mc.pontonnier | 30 |
| శ్రీరా॥బ॥రోళ్ల సీతారామస్వామినాయుడుగారు | 25 |
| శ్రీ ఉంగరాల వెంకట్రామయ్య గారు | 25 |
| శ్రీదున్నా నాగారావుగారు | 25 |
| శ్రీఆకాశం సన్యాసి గారు | 20 |
| శ్రీ Mr.S.Siva Judge Garu | 20 |
| శ్రీ Adteur Mr,Druin | 20 |
| శ్రీ వీరవల్లి జోజఫ్ గారు | 16 |
| శ్రీ బస్వా సుబ్బారాయుడు గారు | 15 |
| శ్రీయర్రా జగన్నాధరావు గారు | 15 |
| శ్రీ చింతా బ్రహ్మానందంగారు | 10 |
| శ్రీ దవులూరి రాజారావుగారు | 10 |
| శ్రీ గిరి లక్ష్మీనారాయణగారు | 10 |
| శ్రీ D.Cormatry Garu | 10 |
| శ్రీ Adteur Volrin Garu | 10 |
| శ్రీ మామిడి నూకరాజు గారు | 10 |
| శ్రీ మేనేజర్ హ.వా;పా సహకారసంఘం వారు | 10 |
| శ్రీ జీ.వెంకట రామయ్యాగారు | 10 |
| శ్రీ పురుషోత్తమ జడ్జిగారు | 10 |
| శ్రీమోకా మీరయ్యగారు | 10 |
| శ్రీ వర్నాల సత్తిరాజు గారు | 10 |

| | |
|---|---|
| శ్రీ నూకల సత్యనారాయణ గారు | 10 |
| శ్రీ యానాం ఉపాధ్యాయుల బృందం | 9 |
| శ్రీ C.M. Houssene | 5 |
| శ్రీ పాము రామమూర్తి గారు | 5 |
| శ్రీ Dr. C. Vassou | 5 |
| శ్రీ పన్నెలగంటి సోమరాజుగారు | 5 |
| శ్రీ సాపే అప్పలస్వామి గారు | 5 |
| శ్రీ తాడి వెంకన్నగారు | 5 |
| శ్రీ బొజ్జా అప్పలస్వామి గారు | 5 |
| శ్రీ యేడిద విశ్వనాథం గారు | 5 |
| శ్రీ నాగసూరి వెంకట్రాజు గారు | 5 |
| శ్రీ గ్రంధి మంగయ్య గారు | 5 |
| శ్రీ బచ్చు పాపారావు గారు | 5 |
| శ్రీ తారకం గారు | 5 |
| శ్రీ O. Chandonnair | 5 |
| శ్రీ V. Cormaty garu | 5 |
| శ్రీ Dr. A. Anandan garu | 5 |
| శ్రీ Mr. Rolando Garu | 5 |
| శ్రీ నిచ్చెనగుంట సత్తిరాజుగారు | 5 |
| శ్రీ పెదపాటి రమణయ్య గారు | 5 |
| శ్రీ కోలా కామేశ్వరరావు గారు | 5 |
| శ్రీ కోలా వెంకట్రావు గారు | 5 |
| శ్రీ మద్దింశెట్టి సత్యానందము గారు | 5 |
| శ్రీ గెడ్డం ఫ్రాంసిస్ గారు | 5 |
| శ్రీ తిరికోటి ఫ్రాంసిస్ గారు | 5 |
| శ్రీ సిహెచ్. బోయిడు గారు | 5 |
| శ్రీ నాతి సూరన్నగారు | 5 |
| శ్రీ కనకాల తాతయ్యగారు | 5 |
| శ్రీ గిరి మాధవరావు గారు | 5 |

| | |
|---|---|
| శ్రీ కొత్త వెంకట సుబ్బారావు గారు | 5 |
| శ్రీ గాలిదేవర భైరవస్వామి గారు | 5 |
| శ్రీ గుత్తి రామలింగయ్య గారు | 5 |
| శ్రీ కానూరి సీతారామయ్యగారు | 4 |
| శ్రీ అభిమానులు (కువైట్) | 5 |
| శ్రీ మహేంద్రవాడ వీర గణపతి శాస్త్రులు గారు | 3 |
| శ్రీ వెలగా నారాయణ రావు గారు | 3 |
| శ్రీ C.Saminadin గారు. | 3 |
| శ్రీ ఎలమర్తి అచ్చియ్య గారు | 3 |
| శ్రీ Pajanissamy గారు | 2 |
| శ్రీ యర్రా సత్యనారాయణమూర్తి గారు | 2 |
| శ్రీ గీసాల వెంకట రెడ్డి గారు | 2 |
| శ్రీ సి. వెంకట్రామయ్య గారు | 2 |
| శ్రీ M.Abdul Rahim గారు | 2 |
| శ్రీ సాదనాల సత్తిరామ గారు | 2 |
| శ్రీ మద్దింశెట్టి సత్తిరాజు గారు | 5 |
| శ్రీ మద్దింశెట్టి సత్యనారాయణ గారు | 5 |
| శ్రీ శేరు వీరాస్వామి | 2 |
| శ్రీ చక్రవర్తు ల సుబ్బరాయశాస్త్రి గారు | 2 |
| శ్రీ బెజవాడ రంగనాయకులు గారు | 2 |
| శ్రీ పాయసం సత్యనారాయణ గారు | 2 |
| శ్రీ జనిపల్లి సుబ్బారాయుడు గారు | 2 |
| శ్రీ జగడం మావుళ్ళు గారు | 2 |
| శ్రీ కాశీ సాహెబ్ గారు | 2 |
| శ్రీ కాశినాధ రామస్వామి | 2 |
| శ్రీ కొప్పిశెట్టి ధనరాజు గారు | 2 |
| శ్రీ కొప్పిశెట్టి సత్యనారాయణ గారు | 2 |
| శ్రీ ఎలమర్తి హరిదాసు బ్రదర్స్ గారు | 2 |
| శ్రీ కాపగంటి వెంకట సత్యన్నారాయణ గారు | 2 |

| | |
|---|---|
| శ్రీ M.Omorodine గారు | 2 |
| శ్రీ కాపగంటి పెద మంగరాజు గారు | 2 |
| శ్రీ గిరి బలరాము గారు | 2 |
| శ్రీ పంపన వీరాస్వామి గారు | 2 |
| శ్రీ కడలి రమణయ్య గారు | 2 |
| శ్రీ చోడే పరశురామయ్య ,అప్పారావుగారు | 2 |
| శ్రీ జగతా సత్తెయ్య గారు | 2 |
| శ్రీ యర్రంశెట్టి నీలాద్రి గారు | 2 |
| శ్రీ S.Chidambaram గారు | 2 |
| శ్రీ చీమకుర్తి భైరవ మూర్తి గారు | 2 |
| శ్రీ కామిశెట్టి బలరాము గారు | 2 |
| శ్రీ నల్ల సుబ్బారాయుడు గారు | 2 |
| శ్రీ Ch.Soundaram గారు | 2 |
| శ్రీ Dr.N.K.Ramadasin గారు | 2 |
| శ్రీ Mr. Abdulvahidkhan గారు | 2 |
| శ్రీ తాడి వీర భద్రయ్య గారు | 2 |
| శ్రీ తాడి శ్రీరామచంద్రమూర్తి గారు | 2 |
| శ్రీ తాడి తిరుపతయ్య గారు | 2 |
| శ్రీ తాడి సూర్యనారాయణ గారు | 2 |
| శ్రీ జనిపెల్లి తిరుపతిరావు గారు | 2 |
| శ్రీ కే.వెంకట రెడ్డి గారు | 2 |
| శ్రీ నాతి అప్పల స్వామి గారు | 2 |
| శ్రీ నాతి నారాయణ మూర్తి గారు | 2 |
| శ్రీ బొజ్జా సూర్యనారాయణ గారు | 2 |
| శ్రీ యేడిద సత్యనారాయణమూర్తి గారు | 2 |
| శ్రీ వెంట్రు వెంకట రెడ్డి గారు | 2 |
| శ్రీ తోకల పింహాద్రి గారు | 2 |
| శ్రీ నాళం వెంకట రాజుగారు | 2 |
| శ్రీ బి.వెంకట్రావు గారు | 2 |

| | |
|---|---|
| శ్రీ R.Govindassamy గారు | 2 |
| శ్రీ దవులూరి ధర్మారావు గారు | 1 |
| శ్రీమల్లిపెద్ది చిన వీరన్న గారు | 1 |
| శ్రీ గిరి మాధవరాయుడు గారు | 1 |
| శ్రీ మంతెన సుబ్బరాజు గారు | 1 |
| శ్రీ బచ్చి వెంకట పతిరాజు గారు | 1 |
| శ్రీ గమిని శేషావతారం గారు | 1 |
| శ్రీ వరదా రామమూర్తి బ్రదర్స్ | 1 |
| శ్రీ వార్దా వెంకటరత్నం,సుబ్రహ్మణ్యంగారు | 1 |
| శ్రీ పండు వెంకట రెడ్డి గారు | 1 |
| శ్రీ తాడి సీతారామయ్యగారు | 1 |
| శ్రీ వి.లక్ష్మీ గణపతి రావు | 1 |
| శ్రీ కొప్పిశెట్టి సుబ్బారాయుడు గారు | 1 |
| శ్రీ తాడి సూర్యనారాయణమూర్తి గారు | 1 |
| శ్రీ జి.శేషయ్య గారు | 1 |
| శ్రీ నాతి తాతయ్య గారు | 1 |
| శ్రీ వర్సాల ముత్యాలు గారు | 1 |
| శ్రీ గోను మడతల వెంకన్న గారు | 1 |
| శ్రీ నేరేడు మిల్లి సత్యనారాయణ గారు | 1 |
| శ్రీ పందిరి నారాయణమూర్తి గారు | 1 |
| శ్రీ నేరేడు మిల్లి రామాస్వామిగారు | 1 |
| శ్రీ కప్పల రామ స్వామి గారు | 1 |
| శ్రీ నూకల సత్యానందం గారు | 1 |
| శ్రీ Y.S.R.N.Narayan గారు | 1 |
| శ్రీ కటికల పూడి అయ్యప్ప రాజు గారు | 1 |
| శ్రీ వర్సాల భైరవ మూర్తి గారు | 1 |
| శ్రీ తిక్కరెడ్డి ఆదినారాయణ రావు | 1 |
| శ్రీ యమ్.ఎల్. నరసింహారావు | 1 |
| శ్రీ సి.హెచ్.వెంకటప్పయ్య గారు | 1 |

| | |
|---|---|
| శ్రీ యన్.సూర్యారావు గారు | 1 |
| శ్రీ హెచ్. వెంకట్రావు గారు | 1 |
| శ్రీ గ్రంధి సుబ్బారావు గారు | 1 |
| శ్రీ గ్రంధి గణపతి రావు గారు | 1 |
| శ్రీ R.Thirujanam గారు | 1 |
| శ్రీ Syed Abdul గారు | 1 |
| శ్రీ మాతంశెట్టి వెంకట్రావు గారు | 1 |
| శ్రీ D.Gavsou గారు | 1 |
| శ్రీ బండారు సుబ్బారావు గారు | 1 |
| శ్రీ చెక్కల రామారావు గారు | 1 |
| శ్రీ Sabastan గారు | 1 |
| శ్రీ చిక్కం సత్తెయ్య గారు | 1 |
| శ్రీ చేగంటి సత్యనారాయణ గారు | 1 |
| శ్రీ ఆకుల వెంకట రెడ్డి గారు | 1 |
| శ్రీ పి.వి.యస్. రామానుజయ్య గారు | 1 |
| శ్రీ కొండేటి మంగమ్మ గారు | 1 |
| శ్రీ కందుల బంగారయ్య గారు | 1 |
| శ్రీ భేతాళం సత్యం గారు | 1 |
| శ్రీ చిట్టాల సత్తిరాజు గారు | 1 |
| శ్రీ కొప్పాడ సత్తిరాజు గారు | 1 |
| శ్రీకాపగంటి కృష్ణమూర్తి గారు | 1 |
| శ్రీఫ్రెంచి ఎంపోరియం | 1 |
| శ్రీవంకాయల నమశ్శివాయ గారు | 1 |
| శ్రీ నల్లపాటి సుబ్బారాయుడు గారు | 1 |
| శ్రీ తాడేపల్లి సూరన్న గారు | 1 |
| శ్రీ కూనం రెడ్డి వెంకట సుబ్బారావు గారు | 1 |
| శ్రీ దొంతా భక్తుని సోమన్నగారు | 1 |
| శ్రీ Valli Ahamadulakhan గారు | 1 |
| శ్రీ కూనం రెడ్డి సూర్యనారాయణ గారు | 1 |
| శ్రీ మలిపెద్ది అంకయ్య గారు | 1 |
| శ్రీ కసిరెడ్డి బ్రహ్మానందం గారు | 1 |

| | |
|---|---|
| శ్రీ సింగంసెట్టి కామరాజు గారు | 1 |
| శ్రీ తోట తాతయ్య గారు | 1 |
| శ్రీ కొప్పిశెట్టి సూర్యనారాయణ గారు | 1 |
| శ్రీ అద్దేపల్లి విశ్వనాథం గారు | 1 |

## రంగూన్ చందా దారుల నామములు

| | |
|---|---|
| శ్రీ పంతగడ వెంకన్న గారు | రు 50 |
| శ్రీ గుఱ్రపు లక్ష్మణస్వామి గారు | 44 |
| శ్రీ దుగ్గుదూర్తి సుబ్బారావు గారు | 42 |
| శ్రీ ములపర్తి మరిణియ్య గారు | 41 |
| శ్రీ చింతకాయల శ్రీరాములు గారు | 40 |
| శ్రీ కోరూటి అచ్చయ్య గారు | 38 |
| శ్రీ బడే కృష్ణారావు గారు | 32 |
| శ్రీ పాలికి సుబ్బారావుగారు | 32 |
| శ్రీ మోకా చిన వెంకన్న గారు | 31 |
| శ్రీ గుబ్బపు రామ్మూర్తి గారు | 31 |
| శ్రీ గుబ్బపు సత్తిరాజు గారు | 28 |
| శ్రీ మోకా తాతయ్య గారు | 26 |
| శ్రీ గుబ్బపు నరసింహమూర్తి గారు | 26 |
| శ్రీ పులపుకూర సుబ్బారాయుడు గారు | 25 |
| శ్రీ ముడే మీరయ్యగారు | 25 |
| శ్రీ వాకపల్లి వెంకట్రావు గారు | 25 |
| శ్రీ బచ్చల సూరన్న గారు | 25 |
| శ్రీ దడాల ఆదియ్య గారు | 24 |
| శ్రీ జిల్లెళ్ళ వీర్రాజు గారు | 22 |
| శ్రీ కొంకే శ్రీరాములు గారు | 21 |
| శ్రీ పులపు కూర సూరయ్య గారు | 18 |
| శ్రీ దాసరి వీరాస్వామి గారు | 18 |
| శ్రీ ముడుగు సుబ్బారావు గారు | 18 |
| శ్రీ జనిపల్లి ధనరాజుగారు | రు 18 |
| శ్రీ పడమట వెంకట రెడ్డి గారు | 18 |

| | |
|---|---|
| శ్రీ ఎడ్ల చిన ముత్యాలు గారు | 16 |
| శ్రీ పోతునూరి సూరయ్యగారు | 16 |
| శ్రీ దుగుదూర్తి మీరయ్యగారు | 14 |
| శ్రీ బట్టె అప్పలస్వామి గారు | 14 |
| శ్రీ బోనుల పైడితల్లి గారు | 13 |
| శ్రీ పట్టా రంగారావు గారు | 12 |
| శ్రీమతి పట్టా వీరమ్మ గారు | 12 |
| శ్రీ దున్నా శ్రీరాములు గారు | 12 |
| శ్రీ గునుపూడి వీర్రాజు గారు | 11 |
| శ్రీ గుర్రపు కామరాజు గారు | 11 |
| శ్రీ గిడ్డి దేవరాజు గారు | 10 |
| శ్రీ రేవు బులి వెంకన్న గారు | 10 |
| శ్రీ జల్లి వెంకట రెడ్డి గారు | 9 |
| శ్రీ జిల్లెళ్ళ నాగన్న గారు | 9 |
| శ్రీ గుత్తాల మీరయ్య గారు | 8 |
| శ్రీ నీలిపూడి గంగాధరం గారు | 8 |
| శ్రీ జనిపల్లి మీరయ్య గారు | 7 |
| శ్రీ ఇప్పర్తి సరయ్య గారు | 7 |
| శ్రీ మోకా నారాయణరావు గారు | 7 |
| శ్రీ నాగాబత్తుల వెంకన్న గారు | 7 |
| శ్రీ అయితా బత్తుల రామకృష్ణ గారు | 7 |
| శ్రీ కొంకె భైరవస్వామి గారు | 7 |
| శ్రీ మోర్త వెంకట రెడ్డి గారు | 4 |
| శ్రీ మోర్త వీరాస్వామి గారు | 4 |
| శ్రీ పోతుల ప్రకాశం గారు | 4 |
| శ్రీ యం. థామస్ గారు | 3 |
| శ్రీ దేవాబత్తుల వెంకటరెడ్డి గారు | 2 |
| శ్రీ కొంకె నేరెళ్ళు గారు | 2 |
| శ్రీ నక్కా సుబ్బారావు గారు | 2 |
| శ్రీ యం. సత్యం గారు | 2 |

| | |
|---|---|
| శ్రీ ముద్రే అప్పల స్వామిగారు | 1 |
| శ్రీ బక్కిచిట్టి వెంకన్న గారు | 1 |
| శ్రీ రొక్కం మీరయ్య గారు | 1 |
| శ్రీ సబ్బతి లక్ష్మీ నారాయణ గారు | 1 |
| శ్రీ బళ్ళ అంకాలు గారు | 1 |
| శ్రీ పందిరి రంగారావు గారు | 1 |
| శ్రీ బడుగు సత్యనారాయణ గారు | 1 |
| శ్రీ పైల గణేశ్వర రావు గారు | 1 |
| శ్రీ కన్నీడి ధర్మరాజు గారు | 1 |
| శ్రీ దుగ్గుదూర్తి తాతబ్బాయి గారు | 1 |
| శ్రీ నీతిపూడి వెంకట రెడ్డి గారు | 1 |
| శ్రీ బళ్ళ వీరాస్వామి గారు | 1 |
| శ్రీ పీసల భైరయ్య గారు | 0-8 |

షరా:- పై విరాళముల బాపతు శ్రీ కొంకే నీరుళ్ళు గారు రంగూన్ నుండి తెచ్చి యిచ్చిన రూ 58/- లు గత వార్షికోత్సవ రిపోర్టునందు జమ చూపి బడెను. చందాలిచ్చిన వారి నామములు సకాలమునకు చేరనందున వారి నామములు అప్పట్లో ప్రచురించ లేదు. ఆ నామము లీపట్టిక యందు చేర్చి రంగూన్ నుండి మాకు చేరిన మొత్తము మాత్రము రిపోర్టు నందు చూపబడెను.

## యానాం చందాదారుల నామములు

| | రు | అ |
|---|---|---|
| శ్రీ కాశీ ఆదినారాయణ గారు | 23 | 0 |
| శ్రీ రెయ్యీ వెంకన్న గారు | 16 | 0 |
| శ్రీ పాము ప్రసాదరావు గారు | 15 | 0 |
| శ్రీ జనిపెల్ల వెంకట్రావు గారు | 14 | 8 |
| శ్రీ గెల్లా శ్రీనివాసరావు గారు | 14 | 0 |
| శ్రీ కొంకే నేరుళ్ళు గారు | 10 | 4 |
| శ్రీ మోర్త ఆదినారాయణ గారు | 7 | 12 |
| శ్రీ యలమంచిలి నాగభూషణం గారు | 6 | 8 |
| శ్రీ మోకా మహలక్ష్మి గారు | 6 | 0 |
| శ్రీ దున్నా కమలనాభం గారు | 6 | 0 |

| | | |
|---|---|---|
| శ్రీ గుత్తాల రామన్న గారు | 5 | 8 |
| శ్రీ నక్కా సుబ్రహ్మణ్యం గారు | 5 | 8 |
| శ్రీ మోకా పెద వెంకన్న గారు | 5 | 8 |
| శ్రీ కాసి తాతయ్య గారు | 5 | 4 |
| శ్రీ పాము రామమూర్తి గారు | 5 | 0 |
| శ్రీ గుత్తాల వెంకటరత్నం గారు | 4 | 4 |
| శ్రీ ఎడ్ల ముత్యాలు గారు | 4 | 4 |
| శ్రీ జుత్తుగ సాంబమూర్తి గారు | 4 | 2 |
| శ్రీ దడాల సత్తిరాజు గారు | 4 | 0 |
| శ్రీ దడాల అబద్దాలు గారు | 3 | 0 |
| శ్రీ దున్నా వీరన్న గారు | 2 | 12 |
| శ్రీ దుగ్గుదూర్తి మీరయ్య గారు | 2 | 12 |
| శ్రీ మొలగజ్జిల గంగిశెట్టి గారు | 2 | 8 |
| శ్రీ పెయిల సూర్యనారాయణ గారు | 2 | 2 |
| శ్రీ గుర్రపు వెంకటరత్నం గారు | 2 | 0 |
| శ్రీ పంతగడ అర్జున్న గారు | 2 | 0 |
| శ్రీ మోకన అప్పారావు గారు | 1 | 14 |
| శ్రీ దడాల గంగన్న గారు | 1 | 12 |
| శ్రీ నాగాబత్తుల వెంకన్న గారు | 1 | 8 |
| శ్రీ దడాల కన్నయ్య గారు | 1 | 6 |
| శ్రీ పద్దాల సుబ్బారాయుడు గారు | 1 | 5 |
| శ్రీ యాళ్ళ వెంకన్న గారు | 1 | 5 |
| శ్రీ పడమట వెంకటరెడ్డి గారు | 1 | 4 |
| శ్రీ పాము మోహనరావు గారు | 1 | 4 |
| శ్రీ దొండపాటి అప్పారావు గారు | 1 | 4 |
| శ్రీ నేలపాటి శ్రీరాములు గారు | 1 | 2 |
| శ్రీ పులపుకూర రామన్న గారు | 1 | 2 |
| శ్రీ యాళ్ళ మీరయ్య గారు | 1 | 0 |
| శ్రీ పంతగడ రంగనాయకులు గారు | 1 | 0 |
| శ్రీ మచ్చా ప్రకాశం గారు | 1 | 0 |
| శ్రీ పంతగడ భైరవమూర్తి గారు | 1 | 0 |

| | | |
|---|---|---|
| శ్రీ యెలిపే వెంకట్రావు గారు | 1 | 0 |
| శ్రీ పొనుగుమట్ల వెంకటరత్నం గారు | 1 | 0 |
| శ్రీ దడాల చినవాడపల్లి గారు | 0. | 13 |
| శ్రీ సిరింగల శ్రీరాములు | 0 | 12 |
| శ్రీ వర్త్వాల మహాలక్ష్మి గారు | 0 | 12 |
| శ్రీ గుంటూరు సుబ్బారాయుడు గారు | 0. | 15 |
| శ్రీ గుర్రపు తమ్మయ్య గారు | 0 | 15 |
| శ్రీ దుగ్గదూర్తి సుబ్బారావు గారు | 0 | 12 |
| శ్రీ మోకా తాతయ్య గారు | 0 | 12 |
| శ్రీ మదురు సుబ్బారాయుడు గారు | 0 | 11 |
| శ్రీ మదురు సుబ్బయ్య గారు | 0 | 10 |
| శ్రీ గుంటూరు వెంకట రెడ్డి గారు | 0 | 10 |
| శ్రీ కొర్మాటి సుదర్శనం గారు | 0 | 10 |
| శ్రీ మోకా నారాయణ గారు | 0 | 8 |
| శ్రీ దడాల వెంకట రెడ్డి గారు | 0 | 8 |
| శ్రీ పాదనాల వెంకట రెడ్డి గారు | 0 | 8 |
| శ్రీ పాదనాల వెంకన్న గారు | 0 | 8 |
| శ్రీ పండు నారాయణ మూర్తి గారు | 0 | 8 |
| శ్రీ గుర్రపు లక్ష్మణాస్వామి | 0 | 8 |
| శ్రీ కోరూటి అచ్చయ్య గారు | 0 | 8 |
| శ్రీ మోకా మీరయ్య గారు | 0 | 8 |
| శ్రీ దొండపాటి సాహెబ్ గారు | 0 | 8 |
| శ్రీ పెట్టా వీరన్న గారు | 0 | 8 |
| శ్రీ పొనుగుమట్ల తాతయ్య గారు | 0 | 8 |
| శ్రీ దున్నా శ్రీరాములు గారు | 0 | 4 |
| శ్రీ కొంకే శ్రీరాములు గారు | 0 | 4 |
| శ్రీ జల్లి వెంకట రెడ్డి గారు | 0 | 4 |
| శ్రీ గంటి నరసింహం గారు | 0 | 4 |

## 1947 సం॥ సెప్టెంబరు 1వ తేదీ మొదలు 1953 సం॥ అక్టోబరు 31వ తేదీ వరకు గల ఆదాయ వ్యయములు తెలుపు పట్టిక

| ఆదాయములు వివరములు | రూ | అ | పై |
|---|---|---|---|
| గత సం॥పు నిలువసొమ్ము | 300 | 4 | 0 |
| భవననిర్మాణమునకు విరాళములు | | | |
| ఫ్రెంచి గవర్నమెంటు విరాళము | 2000 | 0 | 0 |
| భవన నిర్మాణమునకు విరాళములు | 1220 | 4 | 0 |
| ఫ్రెంచి గవర్నమెంటు వారి | | | |
| పాఠశాల గ్రాంటు | 400 | 0 | 0 |
| రంగూన్ విరాళములు | 816 | 10 | 0 |
| భూపాలము ద్వారా | 1053 | 5 | 9 |
| చందాలు, విరాళములు | 214 | 10 | 0 |
| ఇటుక అమ్మకము | 268 | 8 | 0 |
| కలప అమ్మకమ | 64 | 0 | 0 |
| పార్టీ ఫండు | 195 | 9 | 0 |
| ఇతరములు | 147 | 2 | 0 |
| మొత్తము : | 6680 | 4 | 9 |


| వ్యయములు | వివరములు | రూ | అ | పై |
|---|---|---|---|---|
| భవన నిర్మాణమునకు :- | | | | |
| ఇటుక | 1774 4 0 | | | |
| కూలీలు,మేస్త్రీలు | 1158 1 0 | | | |
| సిమెంటు,ఇసుక | 1311 8 0 | | | |
| ఇనుము | 495 12 0 | | | |
| కలప,వడ్రము | 722 5 0 | | | |
| శంఖుస్థాపన,గృహ ప్ర | 164 9 0 | 5626 | 7 | 3 |
| పంతుళ్ళ జీతములు | | 249 | 0 | 0 |
| వార్తా పత్రికలు | | 154 | 6 | 3 |
| కిరసనాయిలు | | 246 | 4 | 6 |
| పరికరములు,ముద్రణ, ప్రయాణఖర్చులు | | 279 | 5 | 6 |
| నిలువ సొమ్ము | | 114 | 12 | 3 |
| బ్యాంకు నందు | | 10 | 1 | 0 |
| మొత్తము | | 6680 | 4 | |

**డాక్టరు మోర్త ఆదినారాయణ**
ఆడిటరు

**కొంకే నేరెళ్ళ**
గౌరవ కార్యదర్శి

శ్రీ దీనపోషక సమాజ ధర్మపాఠశాల
బాలబాలిక ఉపాధ్యాయులు





శ్రీ దీనపోషక సమాజం నూతన భవనము -
స్థాపితం 1930 - యానాం.

# ఆది ఆంధ్ర ప్రబోధము

## రెండవ భాగము

### తూ॥ గో॥ జిల్లా, కాకినాడ తాలూకా,యానాం
### నగర ఆదిఆంధ్రజాతి సేవకుల చరిత్ర

ఇప్పటికి సుమారు నూరు సంవత్సరములకు పూర్వమే యానాం నగర ఆది ఆంధ్రులు అనేకరంగములలో - విద్య, నాగరికత, సంస్కృతి,సంగీత, సాహిత్య - అభివృద్ధి నొందినారు. ఆంధ్ర దేశమున నితర ప్రదేశములందు నిమ్న జాతీయులు అంధకారమున మునిగియున్న కాలమందు యానాం ఆది ఆంధ్రులు సర్వతో ముఖాభివృద్ధిబొంది, అనేకవిషయములలో మందంజ వేసినారు. అందుకు అచ్చటి పెద్దలు వేసిన పునాదులే ప్రధాన కారణము. శ్రీ దున్నా చిననాగయ్య, శ్రీ దున్నా ఎల్లయ్య, శ్రీ రెయ్యా కృష్ణస్వామి, శ్రీపాము సుబ్బారాయుడు, శ్రీ బోయిడి నాగయ్య శ్రీ మెండు రెడ్డి, శ్రీ దడాల సత్తెయ్య, శ్రీ కోర్మాటి పల్లయ్య, శ్రీ నాగా బత్తుల సత్తెయ్య, శ్రీ నేరేడుమెల్లి పెద్దులు, శ్రీ గుర్రపు సత్తెయ్య, మొదలైన పూర్వకాలపు నాయకులు ఆది ఆంధ్రుల అభ్యున్నతికి శ్లాఘనీయమైన కృషి నొనరించి, ధన్యులైనారు. అప్పటి నుండి యిప్పటి వరకు ఈ పేటలో స్వజాతి అభివృద్ధికై కృషి జరుగుచునే యున్నది. ఇప్పుడీపేటకు అంబేద్కరు నగరు అని నామకరణము చేయ బడినది. ఇచ్చటి వారనేక మంది విద్యాధికు లై పన్నెకెక్కినారు. కొందరు ఉన్నతో ద్యోగములను బొందినారు. కొందరు సంఘసేవకులై ప్రఖ్యాతి ని బడసినారు. ఇటువంటి జాతిసేవకుల చరిత్ర మట్టిలో గలసిపోకుండా భావితరము వాని ఉపయోగార్థమై ఈ గ్రంథమును వ్రాయ నుద్యమించితిని. గ్రంధవిస్తరణభయమున మిక్కలి క్లుప్తముగ ఈ చరిత్రలను వ్రాయవలసి వచ్చినది.

**1. శ్రీదున్నా చిన నాగయ్యగారు :-** వీరు 19వశతాబ్దపు మధ్య కాలమునకు చెందినవారు, తెలుగు బాగా చదువుకున్నారు. గొప్పశక్తి సామర్థ్యములు కల నాయకులు వ్యవసాయమువలన జీవితమును గడుపుకొనుచు, గౌరవముగా వ్యవహరించి స్వజాతీయుల యొక్క మన్ననలకు గురియైనారు. ఆనాటి నుండి, నేటి వరకు యానాం ఆది ఆంధ్రుల ప్రశంసనీయమైన మార్గములలో నభివృద్ధి బొందుటకు వీరు వేసిన పునాదులే కారణము. వీరి కుటుంబములోనే గాక, ఆది ఆంధ్రపేటలోని స్త్రీ పురుషులలో విద్య, నాగరికత, సంస్కృతి వ్యాపించుటకు వీరు తీవ్రముగా కృషి

చేసినారు. ఇచ్చట రామాలయమును వీరు చక్కగ నిర్మింపజేసి చనిపోవువరకు దానికి వీరే ధర్మకర్తగ వ్యవహరించినారు. గ్రామపెద్ద లెంతమందియున్నను వారందరూ చిననామయ్యగారి సలహా ననుసరించి, వ్యవహరించెడివారు. వీరి గృహమున నొక రాత్రి పాఠశాలను నడిపియున్నారు, వీరి ద్వితీయ పుత్రుడు శ్రీ కమలనాథం గారు ఆ పాఠశాలలో ఉపాధ్యాయులుగ పనిచేసినారు. వీరికి రాజకీయములందు గొప్ప అభిరుచి ఉండెడిది. పురపాలక సంఘ మెన్నికలందును శాసన సభ ఎన్నికలందును,వీరు సమతం వారి పార్టీని సమర్థించారు. ఆ పార్టీ నాయకులు నాగయ్య గారి అభిప్రాయములకు విలువ నిచ్చెడివారు. వీరు 1911వ సం॥రమున చనిపోయినారు.

**2. శ్రీదున్నా యెల్లయ్యగారు :-** వీరు కూడా 19వ శతాబ్దమునకు చెందినవారే. వీరు తెలుగు బాగా చదువుకున్నారు. రామాయణము, మహాభారతము, భాగవతము, మొదలైన గ్రంథములను వీరు నిరంతరము చదువుచుండెడివారు. కొంతకాలము వీరు బర్మాలో పనిచేసి, స్వగ్రామమునకు తిరిగి వచ్చినట్లు తెలియుచున్నది. ఇచ్చట యానాం అడ్మినిస్ట్రేటరుగారి వద్ద ఉద్యోగము చేసినారు. చనిపోవువరకు వీరు ఆ పదవిలోనే ఉన్నారు. ఆది ఆంధ్రపేటకు పెద్దగా వీరి నెన్నుకున్నారు, చనిపోవు వరకు గ్రామ పెద్దగానే వ్యవహరించారు. గ్రామాభివృద్ధికి, ఐకమత్యమునకు, క్రమశిక్షణకు వీరు కృషిచేసినారు. అప్పుడప్పుడు పేటలో సంభవించు కలహములను వీరు చమత్కారముగను, యుక్తి యుక్తముగను పరిష్కరించెడివారు. యానాం పరిసర గ్రామ పెద్దలు యెల్లయ్యగారి సలహాలను కోరుచుండెడివారు. రంగూన్ నుండి మొసలి వెంకటస్వామిగారు మొదలైన యువక సంఘ సేవకులు వీరితో జాతి వ్యవహారములను గూర్చి ఉత్తరముల ద్వారా సంప్రదించు చుండెడివారు. ఆనాటి గ్రామ వ్యవహారములకు సంబంధించిన వ్రాతప్రతములు వీరి గృహమందు భద్రపరయబడి యున్నవి, వీరి కుమారుడు శ్రీరాములగారివద్ద అవి లభించగలవు. వీరు ధైర్య సాహసములు, నీతి నియమములు, గల గ్రామపెద్దలు యువకు లొకప్పుడు వీరిపై కక్ష వహించి వీరికి అపకారము చేయదలపెట్టినారు. అయినను వీరు శ్రీపాము రామయ్య, శ్రీ గెల్లా ధనము, శ్రీ దోనిపాటి రెడ్డి మొదలైన జాతి సేవకుల సహ కారముతో గ్రామ గౌరవమును నిలబెట్టినారు. వీరు చిర కాలము జాతి సేవ చేసి 1916 లో దివంగతులైనారు.

**3. రెయ్యా కృష్ణస్వామి గారు :-** యానాం ఆది ఆంధ్ర పేటలో పేరెన్నిక గన్న పెద్దలలో శ్రీ కృష్ణస్వామిగా రొకరు. వీరు కూడా 19వ శతాబ్దమునకు జెందినవారే.

వీరు చాలకాలము రొట్టెల వర్తకము వలన జీవితమును గడిపినారు. ఆ కాలమున యానాం నగరములో ఉద్యోగములు చేయుచున్న ఫ్రెంచి దొరలకును, కన్యస్త్రీలకును, జార్జిపేట ఫ్యాక్టరి దొరలకును రెయ్యావారే రొట్టెలను సరఫరా చేసెడివారు. తరువాత వీరి కుమారులు వీరి జీవితార్థము ధనమును పంపించెడివారు పేటలో క్రమశిక్షణను నిలబెట్టి యువకుల నడుపులో బెట్టి, జాతీయుల అభివృద్ధికై వీరు దివ్యమైన కృషి చేసినారు. వీరు జాతి వ్యవహారముల సందర్భమున శ్రీ దున్నా చిననాగయ్య గారితో సహకరించి పనిచేసినారు. స్త్రీలు, పురుషులు, యువకులు మంచి ప్రవర్తన గలిగి నడుచుకొనవలెననియు, విద్యావంతులై ప్రకాశించి జాతికి, పేటకు గౌరవ మర్యాదలు సమకూర్చవలెనని వీరు నిరంతరము నొక్కి వక్కాణించు చుండెడివారు. "దడాల వారు" అను ముప్పది కుటుంబముల వారు శ్రీ కృష్ణస్వామి గారి గృహమునకు సమీపమున నున్నారు. వారందరూ వ్యవసాయ కూలీలై యుండెడివారు. వారిలో విద్యా వంతులు లేరు. వారు బర్మాకు వెళ్ళెడివారు కారు. వారి అభివృద్ధికిని, ఐకమత్యమునకును, కృష్ణస్వామిగారు చాలా కృషి చేసినారు. వారందరూ నేటికిని రెయ్యావారి కుటుంబమును గౌరవించు చుందురు. రాజకీయములలో గూడా వీరు పాల్గొనియున్నారు. వీరు కొంతకాలము బెజవాడ వారి పార్టీని తరువాత కామిశెట్టివారి పార్టీని బలపరచినారు. వీరు 1925లో చని పోయి నారు.

**4. శ్రీ నేరేడు మెల్లి పెద్దులు గారు :-** వీరు మహా భారతమును రామాయణమును "ఆకపాట" లో వినిపించి ప్రజల కెంతో ఆహ్లాదమును గలుగ జేజెడివారు. మహాభారతమును సుమారు రెండు నెలలలో వినిపించెడి వారు. ఇంత గొప్ప నేర్పు, తెలివితేటలు, వీరి కెట్లు అలవడినవో ఆశ్చర్యకరముగ నుండగలదు. ఆది ఆంధ్రులలో ఆ విధముగ భారతమును పాటగా వినిపించగలవారు వీరొక్కరే. వీరి కథలను విని అనేకమంది పేట యువకులు భారత రామాయణ గాథలను తెలిసికొనగలిగిరి. వీరు కందికుప్ప, పల్లంకుర్రు, మొదలైన గ్రామములలో గూడ ఆ కథలను వినిపించెడి వారు. వీరి మనుమడు శ్రీ బచ్చల సూరన్నగారు తాతగారికూడా వెళ్ళి వారికి సహాయము చేసెడివారు. వీరు 1916 సంIIము ప్రాంతమున చనిపోయి ఉండవచ్చును.

**5. శ్రీమొసలి వెంకటస్వామి పంతులు గారు :-** వీరు బహుశా 1876 సంIIరం ప్రాంతమున జన్మించి యుండవచ్చును. ప్రజాసేవలో ఆయనకు ఆయనే సాటి. తెలుగు,ఇంగ్లీషు భాషలను బాగా నేర్చుకున్నారు. పేటలోని యువజనుల కనేకమందికి వీరు ఆంగ్ల విద్యను ధారపోసిన ఫలితముగ వీరిని అందరు పంతులుగారు అని

పిలిటెడి వారు. వీరి గృహమందొక రాత్రి పాఠశాలను నడిపి పేట పిల్లలను విద్యావంతులుగ జేసినారు. శ్రీ బొయిడి పెదవెంకటరత్నం, శ్రీ పెయ్యిల సుబ్బారాయుడు, శ్రీ చింతకాయ తాతయ్య, మహమ్మద్ సాభా సాహెబు మొదలైనవారు ఆ పాఠ శాలలో ఉపాధ్యాయులుగ బనిచేసినారు. వెంకటస్వామిగారు రంగూన్ పురమున స్వజాతీయులకు వర్ణనాతీతమైన సేవ చేసినారు. వీరు పోస్టలు డిపార్టుమెంటులో ఉద్యోగము చేసి, యానాం ఆది ఆంధ్ర యువకులకు పోస్టలుశాఖలో ఉద్యోగము ల నిప్పించినారు. స్వజాతీయుల సహకారము వలనను ,సవర్ణ సానుభూతి పరుల సహకారము వలనను వీరు రంగూన్‌లో "సుభిక్ష సంపదాభివృద్ధి సమాజము " అను సంస్థను స్థాపించినారు. యానాము నుండి ఉద్యోగముల నిమిత్తము బర్మాకు వెళ్ళిన ఆది ఆంధ్రుల కందరికి ఆ సమాజము ఆశ్రయమిచ్చి కాపాడినది. రంగూనులో ఉన్నను స్వగ్రామమైన యానాంపేట వ్యవహారముల నెప్పటికప్పుడు వీరు తెలిసికొనుచు గ్రామ పెద్దలకు సలహాల నందజేసెడివారు. పెద్దలకు,పిన్నలకు వెంకటస్వామిగారి యెడల అమితానురాగము లుండెడివి. కొంతకాలమునకు వీరు స్థాపించిన సమాజమే దీనపోషక సమాజముగ మారినది. జాతిసేవ నిమిత్తము వీరు బ్రహ్మచారులుగ నుండిపోయిరి. జాతి దురదృష్టము వలన వీరు చిన్నవయసులోనే అనగా 1916 సం॥ములో దివంగతులైనారు.

**6. శ్రీ దున్నా కమలనాభం గారు :-** వీరు దున్నా చిననాగయ్య గారికి ద్వితీయ పుత్రునిగ జన్మించినారు. ఆజానుబాహులు. అందచందము లలో ఆది ఆంధ్రులలో నప్పటికి వారిని బోలిన వారు లేరనియే చెప్పవచ్చును. ఫ్రెంచి మిడిల్ స్కూలులో మూడవ ఫారం ప్యాసై, ఉన్నత విద్యకై పుదుచ్చేరి వెళ్ళి , అనారోగ్యకారణముల వలన స్వగ్రామమునకు తిరిగి వచ్చినారు. అప్పటి నుండి స్వజాతి సేవలకే కంకణము దాల్చినారు. తండ్రి గారు చనిపోయినతర్వాత వీరు రామాలయ ధర్మకర్తగా నియమితులైనారు. పేటలో వీరిమాట కెదురాడువారు లేరైరి. పేట అభివృద్ధికి వీరు గొప్ప గొప్ప కృషి చేసినారు. స్త్రీలు, పురుషులు, యువకులు, అందరు వీరి యెడల భయభక్తులతో వర్తించెడివారు. యానాం పేటకే గాక పరిసర పేటలకు కూడా కమలనాభం గారు మకుటములేని రాజు అని చెప్పవచ్చును. గొప్ప వాగ్ధాటి,ధైర్య ,స్థైర్యములు, వ్యవహార పరిష్కారజ్ఞానము, వీరిలో మూర్తీభవించి యుండెడివి. 1924వ సంవత్సరమున కాకినాడలో జరిగిన కాంగ్రేసు మహాసభకు కమలనాభం గారు ఆది ఆంధ్ర ప్రతినిధిగా వెళ్ళినారు. నాటినుండి వీరు నిత్యఖద్దరు ధారియైనారు. ఎంత దూరమైనను, స్వజాతీయుల కలహములను పరిష్కరించుటకు స్వంత ఖర్చులతో వెళ్ళెడి వారు. నిజము పల్క వలెనన్నచో వీరు ఆంధ్ర రాష్ట్ర ఆది

ఆంధ్ర నాయకులై ప్రకాశించి యుందురు. కాని వారి సేవను స్వగ్రామమునకే పరిమితి జేసుకొన్నారు. వీరు బ్రతికి యున్నంత వరకు యానాం ఆది ఆంధ్రపేటలో క్రమశిక్షణ ఏర్పడి యుండెడిది. జిల్లాలో జరిగిన .జిల్లా ఆది ఆంధ్రసభల కన్నిటికిని వీరు హాజరైనారు. వీరు రాజకీయములలో ప్రముఖ పాత్ర వహించినారు. వీరు బెజవాడ బాపనయ్య నాయుడు గారిని సమర్ధించెడివారు. వీరికి సంగీతమునందు పాండిత్య ముండెడిది. హార్మోనియం,మృదంగం, మొదలైన వాయిద్యములలో వీరికి ప్రవేశముండెడిది. వీరి ప్రోత్సాహము వలన యానాము రామాలయమున ప్రతి శనివారం సంగీత భజనలు జరుగు చుండెడివి.దీనపోషక సమాజాభివృద్ధికి గూడ వీరు తోడ్పడినారు. వీరు 1935లో చనిపోయారు.

**7. శ్రీమద్దాల వెంకట రెడ్డిగారు :-** వీరు 1870 సం॥ర ప్రాంతమున జన్మించినట్లు తెలియుచున్నది. శ్రీ మొసలి వెంకట స్వామి పంతులు గారి ప్రియ శిష్యులలో వీరికరు. స్వశక్తి వలన, స్వప్రయత్నము వలన ఆంగ్ల భాష నభ్యసించి, రంగూను పురమున పోస్టలు డిపార్టుమెంటులో ఉద్యోగము చేసినారు. వెంకట స్వామి గారికి చేదోడు వాదోడుగా నుండి దీనపోషక సమాజమునకు వీరు సహాయము చేసినారు. యానాము ఆది ఆంధ్ర పేటలో దీనపోషక సమాజమును స్థాపించి, దాని అభివృద్ధికి కృషి చేసిన వారిలో వీరొకరు. సమాజమునకు భవనము లేక అవస్థపడుచున్న తరుణములో వీరు శ్రద్ధ వహించి కట్టడ పరికరములను సంపాదించి, మట్టి భవనమును వీరు నిర్మించినారు. వీరి వద్దనున్న సుమారు వంద తెలుగు గ్రంధములను సమాజ గ్రంధాలయమునకు బహూకరించినారు విద్యాభివృద్ధి గాంచుచున్న ఆది ఆంధ్ర విద్యార్థులకు వీరు సహాయము చేసెడివారు. యానాం దీనపోషక సమాజమునకు రాత్రి పాఠశాలనేర్పాటు చేసి, అందు పనిచేయు ఉపాధ్యాయునికి వీరు కొంత జీతమిచ్చెడివారు. 1942లో బర్మాపై జపాను విమానములు బాంబుల వర్షం కురిపించుచున్న సమయంలో బర్మానందు పనిచేయుచున్న ఆదిఆంధ్రు లందరు మెట్ట మార్గమున స్వదేశమునకు తిరిగి వచ్చిరి. కాని వీరు ఉ ద్యోగ ధర్మము ను విడిచి పెట్టలేక రంగూను లోనే ఉండిపోయి, అచ్చటనే చనిపోయినారు.

**8. శ్రీపాము వీరన్న గారు :-** వీరు శ్రీ పాము సుబ్బారాయుడిగారి జ్యేష్ఠపుత్రుడు. వీరు 1885లో జన్మించినారు. యానాం ఫ్రెంచి మిడిల్ స్కూలులో మూడవ ఫారం వరకు చదివి, తరువాత ఆంగ్లము నభ్యసించినారు. రంగూనులో పోస్టలు డిపార్టుమెంటు లో ఉద్యోగము చేసినారు. వీరు దీనపోషక సమాజము యొక్క అభ్యున్నతికి పాటుపడిన వారిలో నొకరు. దీనపోషక సమాజము వారితో వీరికి

బేధభావము లేర్పడినతరువాత వీరు సేద్య మహాజన సంఘమును స్థాపించి కృషి చేసినారు. కార్మిక నాయకుడు శ్రీ అవటపెల్లి నారాయణరావు గారికి వీరు సహాయ మొనరించినారు. వసతి గృహ నిర్మాణమునకై బందరు నుండి బర్మాకు వచ్చినశ్రీ వేమూరి రాంజీరావు పంతులు గారికి పలు విధముల వీరు సహాయము చేసినారు. ఉద్యోగానంతరమున యానాంకు తిరిగి వచ్చి స్వజాతి ఉద్యమములో బాల్గొని ప్రశంసనీయమైన సేవ చేసినారు. ఆది ఆంధ్రపేటలోని రామాలయ వ్యవహారములందు దీనపోషక సమాజ వ్యవహారములందును వీరు శ్రద్ధగా పనిచేసినారు. జాతి సమస్యలను గూర్చి వీరు మంచి వ్యాసములను వ్రాసి "దీన బంధు " అను పత్రికలో ప్రకటించినారు. లేబరు పాఠశాలల ఉపాధ్యాయ సంఘమునకు కొంతకాలము అధ్యక్ష పదవిని నిర్వహించినారు. వీరు పూర్తిగా జాతీయవాది. నిత్య ఖద్దరు ధారి. గాంధీ గారియందు వీరికి గొప్ప విశ్వాస ముండెడిది. వీరు 1946లో చనిపోయినారు.

**9. శ్రీ జలిపెల్లి వెంకట్రావు గారు :-** వీరు 1888లో జనిపెల్లి మహాలక్ష్మి గారికి జ్యేష్ఠ పుత్రునిగ జన్మించినారు ఆంధ్ర ఆంగ్ల భాషల నభ్యసించి, బర్మాకు వెళ్ళి, శ్రీ మొసలి వెంకట స్వామి గారి సహాయమువలన పోస్టలు డిపార్టుమెంటులో ఉద్యోగము సంపాదించినారు. వీరు భక్తులు. విశాఖపట్నం జిల్లాకు చెందిన ఒక గొప్ప భక్తురాలు వద్ద జ్ఞానోపదేశము బొంది చనిపోవు వరకు ఎక్కువ కాలము ధ్యానములో గడిపినారు. ఉద్యోగము నుండి విరమించి, యానాముకు తిరిగివచ్చిన తరువాత స్వజాతి సేవలో నిమగ్నులైనారు. తూ॥గో॥జిల్లా ఆది ఆంధ్ర సంఘమునకు ఆడిటరుగా వ్యవహరించినారు. కొంతకాలము గోవంక ఫిర్కా ఆది ఆంధ్ర సంఘాధ్యక్షులుగా నుండి జాతికి గొప్పసేవ చేసినారు. ఆది ఆంధ్ర పేటలోని రామాలయ ధర్మకర్తగా వ్యవహరించినారు. వీరు 1973లో దివంగతులైనారు.

**10. శ్రీ కాశి తాతయ్య గారు :-** వీరు శ్రీ కాసి నారాయుడిగారి జ్యేష్ఠ పుత్రినిగ సుమారు 1895 లో జన్మించి యుండవచ్చును. స్వప్రయత్నము వలన ఆంగ్ల భాష నభ్యసించి, బర్మాకు వెళ్ళి పోస్టలు డిపార్టుమెంటులో ఉద్యోగము చేసినారు. ఉద్యోగానంతరము యానాముకు తిరిగి వచ్చి స్వజాతి సేవకై తన కాలమును వినియోగించినారు. యానాం గిరిజన సేవక సంఘమునకు అధ్యక్షునిగ వ్యవహరించినారు. ఆసంఘ లైబ్రరీకి వీరి గ్రంధముల నన్నింటిని ఉచితముగ నిచ్చి వేసినారు. వీరి కుమార్తె కాకినాడలో చదువుచున్న సమయమున వీరు రెండు సంవత్సరములు గౌరవ మెజిస్ట్రేటుగా ప్రభుత్వము చే నియమింపబడినారు.

తూ॥గో॥జిల్లా ఆది ఆంధ్ర సంఘ వ్యవహారములలో వీరు ప్రముఖపాత్ర వహించి కృషి చేసినారు. తాండవపెల్లిలో జరిగిన అమలాపురం తాలూకా ఆది ఆంధ్ర సభకు అధ్యక్షత వహించి దివ్యసందేశము నందజేసినారు, వీరు 1945లో చనిపోయినారు.

**11. శ్రీ గుఱ్ఱపు వెంకన్నగారు :-** వీరు గుఱ్ఱపు సత్తెయ్య గారి జ్యేష్ఠ పుత్రుడు, వీరు బహుశా 1895 సం॥రం ప్రాంతమున జన్మించి యుండ వచ్చునని తెలియుచున్నది. బర్మాలో కొంతకాలము గడిపి స్వదేశమునకు తిరిగివచ్చి స్వజాతిసేవలో నిమగ్నులై కృషి చేశారు. పాము రామమూర్తిగారి ఆధ్వర్యమున ప్రకటింప బడిన "ఆది హిందు" అను పత్రికకు వీరు సంపాదకులుగా పనిచేసినారు. పత్రికా ప్రచారమునకై అమలాపురం తాలూకాలో అనేక గ్రామములందు పర్యటించి స్వజాతి సేవనొనరించినారు.యానాం ఆది ఆంధ్ర పేటలోని రామాలయ ధర్మకర్తగా చాలకాలము పని చేసినారు 1940 సం॥మున పాత కోరంగిలో జరిగిన తూ॥గో॥ జిల్లా ఆది ఆంధ్ర మహాసభలో వీరిని జిల్లాసంఘ ప్రధాన కార్యదర్శిగా నెన్నుకున్నారు. తెనాలిలో శ్రీమంగళగిరి పరవస్తు దాసు గారి ప్రోత్సాహమున జరిగిన ఆంధ్ర రాష్ట్ర ఆది ఆంధ్ర మహా సభకు వీరు మనజిల్లా ప్రతినిధిగా వెళ్ళినారు. కోలంక ఫిర్కా ఆది ఆంధ్ర సంఘమునకు అధ్యక్షునిగ ఉండి గ్రామ తగాదాలను పరిష్కరించినారు. వీరు 1971లో చనిపోయినారు.

**12. శ్రీ వి. కొర్మాటి గారు :- (గోదావరి)** :- వీరు శ్రీ కొర్మాటి పల్లయ్య గారి జ్యేష్ఠపుత్రులు. బహుశ వీరు 1885 సం॥మున జన్మించి యుండవచ్చును. ఆంగ్లభాష నభ్యసించి బర్మాకు వెళ్ళి పోస్టలు శాఖలో ఉద్యోగము చేసినారు. రంగూనులో దీనపోషక సమాజమును స్థాపించుటకై శ్రీమొసలి వెంకటస్వామి గారికి వీరు కుడి భుజముగ నుండి సర్వ విధముల కృషి చేసినారు, వీరు ఉద్యోగానంతరము స్వదేశమునకు తిరిగి వచ్చి, విశాఖ పట్టణములో నివాసము ఏర్పరచుకున్నారు . కొంతకాలము రామచంద్రపురములో గూడ గడుపుచున్నారు. ఆది ఆంధ్రుల అభివృద్ధికై వీరు నిరంతరము కృషి చేయుచున్నారు. యానాం ఆది ఆంధ్ర యువకులు విద్యావంతులై ముందంజ వేయుట చూచి వీరెంతో సంతోషము చెందుచుందురు. వీరు క్రైస్తవ భక్తులు నిరాడంబరజీవి. వీరింకను జీవించియే యున్నారు.

**13. శ్రీ రెయ్యా వెంకన్న గారు :-** వీరు రెయ్యా కృష్ణస్వామి గారి తృతీయ పుత్రులు. వీరు 1887లో జన్మించినట్లు తెలియుచున్నది. బర్మాలో వీరు మెట్రిక్యులేషన్ వరకు చదువుకొన్నారు. వీరికి ఆంగ్ల భాషలో నైపుణ్యము గలదు. నేటి కాలపు ఎం.ఏ తరగతి భాషాజ్ఞానము వీరికి గలదని చెప్పవచ్చును. బర్మాలో వీరు టెలిగ్రాఫ్

మాష్టరుగా పనిచేసి,ఉద్యోగానంతరము యానాముకు తిరిగి వచ్చి, వారికి తోచిన రీతిగ స్వజాతికి సేవ చేయు చున్నారు. యానాం పురపాలక సంఘ సభ్యులుగా కొంతకాలము వ్యవహరించి జాతి కనేక ఉపకారములను జేసినారు. పేట యువకులకు గావలసిన సదుపాయములను గురించి వీరు మేయరు గారితోను, ప్రభుత్వ అధికారులతోనూ సంప్రదించి ఉపకారములను జేయుచుందురు. వీరికి దేవుడారోగ్య భాగ్యములనిచ్చి కాపాడుగాక!

**14. శ్రీ కొంకే నేరుళ్ళు గారు :-** వీరు శ్రీకొంకే రామస్వామిగారి పుత్రులు. ఆంధ్రభాషను బాగా నభ్యసించినారు. కొంతవరకు ఆంగ్లభాషను గూడ నేర్చుకున్నారు. వీరు బర్మాకు వెళ్ళి యౌవ్వన వయస్సులో ఓడ స్టువర్డుగా నియమితులైనారు. ఆ ఓడలో తన చేతిక్రింద పనిచేయవలసిన వారి నందరిని సాధ్యమైనంతవరకు యానాం ఆది ఆంధ్ర సోదరులనే నియమించి వారి కెంతో సహాయము చేసినారు. వీరికి పరోపకార బుద్ధియు, ప్రజాసేవయు ఉగ్గుపాలతో బెట్టినట్లుగా తోచుచున్నది. బర్మాకు వెళ్ళే అవకాశము పోయిన తర్వాత వీరు క్యువైటాకు వెళ్ళినారు. తరువాత బొంబాయిలో పనిచేసి స్వజాతీయులకు అనేక విధములుగ తోడ్పడినారు. బొంబాయిలో ఉండగా వీరు ఢిల్లీకి గూడవెళ్ళు చుండెడి వారు. అప్పుడు శ్రీ జగజ్జీవనురామ్‌గారితోనూ, శ్రీ బి. ఎస్.మూర్తిగారితోనూ ఆది ఆంధ్ర సమస్యలను గురించి సంప్రదించెడి వారు. తరువాత యానాములోనే నివాస మేర్పరచుకుని ద్విగుణీ కృతముగా జాతిసేవ చేయవలెనని కృతనిశ్చయులైనారు. యానాం దీనపోషక సమాజమునకు వీరిని కార్యదర్శిగా నెన్నుకున్నారు. సమాజ భవనము మట్టిగోడలతో శిథిలమయ్యే స్థితిలో ఉన్నది. దానికి మంచి భవనమును నిర్మించవలెనని వీరు నిర్ణయించు కున్నారు. భగీరథ దీక్షతో అనేక ప్రదేశములు తిరిగి విరాళములను వసూలు చేసినారు. తుదకు సమాజమునకు చక్కని భవనమును నిర్మించి వీరు శాశ్వతమైన కీర్తి నార్జించినారు.ఇటువంటి భవనము మన జిల్లాలోనే గాక రాష్ట్రమున గల ఆది ఆంధ్ర పేటలలో మరెచ్చట గనబడదు. ఆ భవన ప్రారంభోత్సవ సభకు పిఠాపురం దివాను కీ॥శే॥ శ్రీ కోకా శివనాథశాస్త్రిగారిని, రావుబహదూర్ రోళ్ళ సీతా రామయ్య నాయుడు గారిని, శ్రీ కె. రామశాస్త్రి గారిని తీసుకుని వచ్చిరి. సమాజములో రాత్రి పాఠశాలనుక్రమము గా నడిపించి నారు. సమాజాభివృద్ధికి ప్రభుత్వమునుండి కొంత గ్రాంటును సంపాదించినారు. సత్కార్యమేదైనను వీరు పట్టుదలతో నిర్వహింతురు. వీరి మేనల్లుడు శ్రీ పంతగడ భైరవమూర్తిని ఇంజనీరింగు కోర్సుకు చదివించి చాలా సహాయము చేసినారు. వీరి దత్త పుత్రుడు శ్రీనివాస్ ఎం.ఏ.ప్యాసై

ప్రస్తుతము కెనడాలో ఉద్యోగము చేయుచున్నారు. వీరికి దేవు డాయురారోగ్య భాగ్యము లొసగి రక్షించుగాక.

**15. శ్రీ మొలగజ్జల గంగిశెట్టి గారు :-** వీరు శ్రీ లక్ష్మయ్య, గవరమ్మ అను పుణ్య దంపతులకు జన్మించినారు. కొంత కాలము బర్మాలో పనిచేసి, తరువాత టెక్నికలు విద్యలో ప్రవీణత సంపాదించి, బొంబాయిలో కంట్రాక్టరుగా వ్యవహరించుచున్నారు. నిరాడంబర జీవితము గడుపుచు, పేదలకు అనేక విధముల సహాయము చేయుచున్నారు. వీరికి ధన మధికముగా గల్గినను అహంభావము గాని, గర్వముగాని లేశమైనను లేదు. వారెల్లప్పుడు గుప్త దానములు చేయుచుందురు. ఆది ఆంధ్రులలో నిటువంటి సాధువర్తనలు, జాతి సేవకులు ఉండుట జాతికి శ్రేయ స్కరము. వీరికి భగవంతు డాయురారోగ్య భాగ్యముల నొసంగి రక్షించు గాక!.

**16. శ్రీ మోర్త ఆది నారాయణగారు :-** వీరు మోర్త సుబ్బయ్యగారికి 1902 సం॥మున జన్మించినారు. రంగూనులో ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్ష యందు ఉత్తీర్ణులైనారు. అచ్చటనే ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగము చేసినారు. దీనపోషక సమాజమునకు సంబంధించిన పనులన్నియు వీరు చూచెడి వారు. హెూమియోపతి డాక్టరు పరీక్షలో నుత్తీర్ణులై వైద్యము కూడా చేసెడివారు. యానాములో దీనపోషక సమాజము వీరి ప్రోత్సాహము వలన స్థాపించబడినది. వీరు హార్మోనియం, వైలిన్ వాయిద్యములందు ప్రవీణత సంపాదించినారు. బర్మా నుండి వచ్చిన తరువాత మిలటరీలో జేరినారు. తరువాత కాకినాడ ఐ.టి.ఐ లో ఉద్యోగము చేసి రిటైరు అయినారు, స్వజాతికి అనేక విధములుగ సహాయ మొసగుచు జీవితము గడిపినారు.వీరు 1967లో చనిపోయినారు.

**17. శ్రీ మోకా మీరయ్య గారు :-** వీరు 1910 సం॥ర ప్రాంతమున శ్రీ మోకా నూకయ్యగారికి నాల్గవ కుమారుడుగ జన్మించినారు. పిఠాపురం మహారాజావారి వసతి గృహమున జేరి ఉన్నత విద్య నభ్యసించినారు. ఎస్.ఎస్.ఎల్.సి పరీక్షలో నుత్తీర్ణులైనారు. వీరు మంచి వక్తలు. మృదు మధురంగా పాడగలరు. సర్ రఘుపతి వెంకటరత్నము నాయుడు గారు వీరిని బ్రహ్మ ధర్మ ప్రచారకులుగా నియమించినారు. ఆ ఉద్యోగ నిర్వహణలో వీరు అనేక గ్రామములందు తిరిగి ఆది ఆంధ్ర సంఘ కార్యనిర్వాహక వర్గ సభ్యులుగా వ్యవహరించి జాతి అభివృద్ధికి పాటుపడినారు. డా॥ అంబేద్కర్ గారి యెడల అధికమైన భక్తి గలిగి యుండెడివారు. అంబేద్కరు గారు కాకినాడకు వచ్చినపుడు వీరు వలంటరీ దళమునకు నాయకత్వము

వహించి వ్యవహరించినారు. కొంతకాలమునకు జిల్లా లేబరు అడ్వైజరీ కమిటీ సభ్యునిగ ప్రభుత్వము వారిచే నియమింపబడినారు.ఆసంఘ సభ్యునిగ నున్నంతకాలము చేదువాడ మొదలైన గ్రామములకు గావలసిన రోడ్లు ,నూతులు మొదలైన సౌకర్యముల నేర్పాటు చేసినారు. కొంతకాలము వీరు రెండవ తరగతి గౌరవ మెజిస్ట్రేటుగాను, మరికొంతకాలము మొదటి తరగతి గౌరవ మేజిస్ట్రేటుగాను గవర్నమెంటు వారిచే నియమింపబడినారు. కాకినాడలో ఆది ఆంధ్ర బాలురకు ఒక వసతి గృహమును స్థాపించినారు. అనేక మంది ఆది ఆంధ్ర విద్యార్థులు అందులో చదువుకుని ఉన్నతో ద్యోగములను బొందినారు. తరువాత వీరొక ఆది ఆంధ్ర బాలికల వసతి గృహమును కూడా స్థాపించినారు. వీరింకను స్వజాతిసేవ నొనరించుచునే యున్నారు.

**18. శ్రీపంతగడ వెంకన్న గారు :-** వీరు శ్రీ పంతగడ రామస్వామిగారి జ్యేష్ఠపుత్రులు, బహుశా 1915 సం॥రం ప్రాంతమున జన్మించి యుండవచ్చును. బర్మాలో వీరుపనిచేశారు. దీనపోషక సమాజాభివృద్ధికి వీరు పాటుపడి యున్నారు.శ్రీకుసుమ ధర్మన్నకవి, శ్రీ ఈలి వాడపల్లి మొదలైన వారు తమ సంస్థల సహాయార్థమై బర్మాకు వెళ్ళినపుడు వీరు వారికి సహాయము చేసినారు. ఆది ఆంధ్ర ఉద్యమములందు వీరికి గొప్ప అభిమానము, ఆశక్తి ఉండెడివి. శ్రీ పాము రామమూర్తి గారితో వీరు అమలాపురం, కాకినాడ తాలూకా లందు ప్రచారము చేసినారు, స్వజాతి నాయకులను, రచయతలను గౌరవించి సన్మానించ వలెనని వీరు భావించు చుందురు. వీరికి భగవంతుడు ఆయురారోగ్య భాగ్యము లిచ్చి రక్షించుగాక!

**19. శ్రీ జిత్తుక సాంబమూర్తి గారు :-** వీరు జిత్తుక రెడ్డి గారి జ్యేష్ఠ పుత్రులు. బహుశా 1915 సం॥మున జన్మించి యుండవచ్చును స్వజాతి అభ్యుదయమునకై వీరు శక్తి కొలది కృషి చేసినారు. ఫ్రెంచి ప్రభుత్వములో ఉద్యోగము చేసి రిటైరు అయినారు. స్వజాతి సేవకుల యెడలను, సంఘనాయకుల యెడలను, వీరు అపారమైన గౌరవమును జూపించుచుందురు. గోవలంక కేసు సందర్భమున ఆది ఆంధ్రులకు సహాయము చేసినందుకు జిల్లా ఆదిఆంధ్ర సంఘాధ్యక్షులైన పాము రామమూర్తి గార్పై పోలీసువారు అక్రమముగ కేసు పెట్టినారు, అప్పుడు బర్మానుండి వీరు రామమూర్తి గారికి రెండువందల రూపాయలను పంపించినారు. స్వదేశమునకు తిరిగి వచ్చిన తరువాత అవకాశమున్నంత వరకు జాతిసేవ చేయుచున్నారు. భగవంతుడు వీరికి తోడ్పడవలెనని కోరుచున్నాము.

**20. శ్రీ యెడ్ల ముత్యాలరావు గారు** :- వీరు 1915 సం॥ర ప్రాంతమునజన్మించినట్లు తెలియుచున్నది. వీరి తండ్రిపేరు యెడ్ల రెడ్డిగారు. వీరు బర్మాలో కొంతకాలము పని చేసిన తర్వాత మిలటరీ ఉద్యోగములో ప్రవేశించినారు. ఇప్పుడు వీరు బొంబాయిలో నున్నారు. గ్రామ అభ్యుదయమునకు ,జాతి అభివృద్ధికి వీరెల్లప్పుడు తోడ్పడుచున్నారు. మన ప్రాంతములనుండి క్యువైటాకు వెళ్ళనుద్యమించు వారికి వీరు సహాయము చేయుచున్నారు, వీరి సహాయమున క్యువైటాకు వెళ్ళిన వారు కొంత ధనము సంపాదించుకొని వారి జీవితములను వైభవముతో గడుపుచున్నారు. స్వజాతి ఉద్యమములను నడుపువారు ఆర్ధించినంతనే వీరు ధారాళముగ విరాళముల నంద జేయు నున్నారు. కొంత కాలము క్రిందట శ్రీ ధనరాశి రంగారావు గారి ప్రోత్సాహము వలన వీరికి కాకినాడ రేచెర్లపేట ఆది ఆంధ్రులు గొప్ప సన్మాన మొసంగినారు. ఆ సందర్భమున రేచెర్ల పేట అభివృద్ధికి వీరు నాలుగు వందల రూపాయలు నిచ్చి యున్నారు. భగవంతుడు వీరికి ఆయురారోగ్య భాగ్యముల నొసగి రక్షించుగాక

**21. శ్రీ గంటి నరసింహము గారు** :- వీరు శ్రీ గంటి వెంకన్న గారి కుమారులు. బహుశా 1920సం॥ర ప్రాంతమున జన్మించి యుండవచ్చును. వీరు ఫ్రెంచి మిలటరీలో జేరి ఉద్యోగమును నిర్వహించిరి. ఉద్యోగానంతరమున యానాముకు వచ్చి జాతీయులకు సహాయము చేయుచున్నారు. వినయము, నమ్రత, సత్ప్రవర్తన, వీరికి భూషణములు, ధనమున్నదనే గర్వము లేశమైనను లేదు. జాతి సేవకు ఆర్జింతనంతనే వారికి తృణమో, ఫణమో సహాయము చేయుచుందురు. ప్రస్తుతము వీరు దీనపోషక సమాజమునకు అధ్యక్షులుగ వ్యవహరించుచున్నారు. వీరిని పరమేశ్వరుడు రక్షించు గాక !

**22. శ్రీ మోకా మహాలక్ష్మి గారు** :- వీరు శ్రీ మోకా సుబ్బయ్య గారి పుత్రులు. బహుశా వీరు 1920 ప్రాంతమున జన్మించి యుండవచ్చును. బర్మాలో కొంతకాలము పనిచేసినారు. తరువాత క్యువాటాకు వెళ్ళి అచ్చట ఉద్యోగము చేసినారు. వీరికి దానకర్ణులనే ప్రఖ్యాతి గలదు. స్వజాతీయులకు అనేకవిధముల సహాయం చేసినారు. ఆది ఆంధ్రుల సత్కార్యములను జేయ నుద్యమించి, వీరిని కోరినంతనే వారికి సహాయ మందజేసెడివారు. పరంపేట ఆది ఆంధ్రులు దేవాలయమును నిర్మించుకొనుచు వీరిని అర్థించినంతనే నాలుగువందల రూపాయలను వారికిచ్చినారు. వేసవికాలము లో వ్యవసాయ పనులు లేక ఆది

ఆంధ్ర కూలీలు తిండి లేక కష్టపడు చున్నప్పుడు వారికి ఉచిత భోజనములు పెట్టి వారి ప్రాణములను నిలబెట్టినారు. ఇటువంటి ఉదార స్వభావులు ఆది ఆంధ్రులలో చాల తక్కువగ నుందురు. వీరికి పరమే శ్వరుడాయు రారోగ్య భాగ్యముల నొసంగి రక్షించుగాక!

**23. శ్రీ బచ్చుల సూరన్న గారు :-** వీరు బహుశా1900సం॥ము ప్రాంతమున జన్మించి యుండవచ్చును. కొంతకాలము వ్యవసాయ పనులు చేసి తర్వాత బర్మాకు వెళ్ళినారు. బర్మాకు వెళ్ళే అవకాశము పోయిన తరువాత వీరు కువైటాకు వెళ్ళి కొంత ధనము సంపాదించి యానాములో భూమిని సంపాదించి నారు. నేడు స్వంత వ్యవసాయము వలన గౌరవముగ జీవించు చున్నారు. స్వజాతికి సేవ చేయుటలో శ్రద్ధ వహించి కృషి చేయు చున్నారు. దీనపోషక సమాజాభి వృద్ధికి వీరు కొంత కృషి చేసి యున్నారు, రాత్రి వేళలందు శ్రీపాము రామమూర్తి గారి వద్ద ప్రైవేటుగా విద్యన భ్యసించినారు. స్వజాతీయ నాయకు లందును, రచయితల యందును వీరికెంతో గౌరవము కలదు. వీరికి సర్వ విధముల సహాయము చేయవలెనని పరమేశ్వరుని ప్రార్థించుచున్నాము.

**24. శ్రీ దుగ్గుదుర్తి మీరయ్య గారు :-** వీరు శ్రీ దుగ్గుదుర్తి చిన్నయ్య గారి ద్వితీయ పుత్రులు, తెలుగు బాగా చదువుకొన్నారు. బర్మాకు వెళ్ళి అచట ఉద్యోగము చేసినారు, దీనపోషక సమాజ వ్యవహారములందు వీరు శ్రద్ధ తీసుకొని పని చేసినారు. శ్రీ పాము రామమూర్తి గారితో వీరు కొన్ని గ్రామ సభలకు వెళ్ళి ప్రచారము చేసినారు. 1940 సం॥మున పాత కోరంగిలో జరిగినజిల్లా ఆది ఆంధ్ర మహాసభకు అధ్యక్షత వహించి స్వజాతీయులకు అమోఘమైన సందేశము నందజేసినారు. దురదృష్టవశమున వీరు పక్షవాతమువలన బాధ పడుచున్నారు.

**25. శ్రీదున్నానాగారావు గారు :-** వీరు శ్రీ దునా చిన నాగయ్య గారి తృతీయ పుత్రులు. బహుశా వీరు 1903 సం॥మున జన్మించి యుండవచ్చును. కాకినాడ పి.ఆర్‌సి. స్కూలులో ఎస్.ఎస్.ఎల్‌సి. వరకు చదువుకొన్నారు. కొలది కాలము మాత్రమే తాళ్ళరేవు హయ్యర్ ఎలిమెంటరీ స్కూలులో ఉపాధ్యాయులుగ పనిచేసినారు. ఆది ఆంధ్రపేట అభివృద్ధికి వీరు బాల్యము నుండియు కృషి చేసినారు. సంఘ కట్టు బాటులకు ప్రాముఖ్యత నిచ్చి గ్రామ ఐకమత్యమును నిలబెట్టినారు. వివాహమైన తరువాత వీరు ఇండోచైనాకు వెళ్ళి ఉద్యోగము చేసినారు. స్వగ్రామమునకు తిరిగి వచ్చిన తరువాత గ్రామాభివృద్ధికి, దీనపోషక సమాజ అభ్యున్నతికిశ్రద్ధతో పనిచేసినారు. వీరు 1971లో చనిపోయినారు.

**26. శ్రీ గుర్రపు వెంకటరత్నము గారు :-** వీరు శ్రీ గుర్రపు సత్తెయ్య గారి కనిష్ట పుత్రులు. యానాం పురపాలక సంఘ ఎన్నికలలో వీరు తొమ్మిది సంవత్సరములు జయము పొందినారు. ఒక ఎన్నికలో పాల్గొన్న యిరుపార్టీలందును సమానముగ సభ్యులు యెన్నికైరి. ప్రభుత్వ పద్ధతి ప్రకారము అత్యధిక వోట్లు సంపాదించిన సభ్యుని మేయరుగా నిర్ణయించ వలసి యున్నది. అట్టి నిబంధనల ననుసరించి వెంకటరత్నం గారు యానాం మేయరు పదవిని నలంకరించి నారు. ఇది యానాం ఆది ఆంధ్రులకే గాక ఆంధ్రదేశ ఆది ఆంధ్రుల కందరికి గర్వకారణము కాగలదు.

**27. శ్రీ కొర్మాటి పల్లయ్య గారు :-** శ్రీ దున్నా ఎల్లయ్యగారు మరణించిన తరువాత వీరిని ఆది ఆంధ్రపేట పెద్దగా నిర్ణయించినారు. వీరు సత్యసంధులు, శాంత స్వభావులు,వ్యయసాయము వలన జీవితమును గడుపుచు పేట సాంఘిక వ్యవహారములను చక్కగ తీర్చి దిద్దినారు. శ్రీ దున్నా కమలనాభంగారికి కుడి భుజముగా నుండి పేటలో కట్టుదిట్టము లేర్పాటు చేసినారు. వీరి కుమారుడు శ్రీ వి.కొర్మాటి గారి ప్రోత్సాహము వలన వీరు క్రైస్తవ మతమును స్వీకరించినారు. అప్పటి నుండి పేట పెద్దరికమును విడచిపెట్టినారు. వీరు 1938 ప్రాంతములో చనిపోయి యుండ వచ్చును.

**28. శ్రీ గెల్లా శ్రీనివాసరావు గారు :-** శ్రీ గెల్లా ధనరాజు గారి కుమారులు, బహుశా 1908 సం॥ర ప్రాంతమున జన్మించి యుండవచ్చును. యానాం ఫ్రెంచి మిడిల్ స్కూలులో 7వ తరగతి ప్యాసై ఉన్నత విద్యకు పుదుచ్చేరి వెళ్ళి అచ్చట రెండు సంవత్సరములు చదివినారు. కాని "బ్రెవె" ప్యాసు కాకముందే స్వగ్రామమునకు తిరిగి వచ్చినారు. ఇంతలో వీరి తండ్రిగారు మరణించినందున పుదుచ్చేరికి వెళ్ళలేక పోయినారు. "బ్రెవెలాంగ్" ఎందీజన్ " పరీక్షలో నుత్తీర్ణులై, పరంపేట ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ పదవిని జేబట్టినారు. వీరు సంగీత సాహిత్యములందు మంచి అనుభవం కలవారు. ఆది ఆంధ్ర విద్యార్థుల కొరకు మంచి కీర్తనలను రచించి వారి చేత పాడించెడి వారు. దీనపోషక సమాజము తరుపున ప్రతి సం॥రం ధనుర్మాస భజనలు లేవదీయునపుడు వీరు మంచి పాటలను వ్రాసి విద్యార్థులచేత పాడించెడి వారు. వీరికి కవిత్వములో కొంత ప్రవేశ ముండెడిది. హరి కథలను కూడా చెప్పెడి వారు. మృదంగ వాయిద్యములో వారికి వారే సాటి. వీరు 1966లో చనిపోయినట్లు తెలియుచున్నది.

**29. శ్రీ దడాల సత్తెయ్య గారు :-** వీరు పూర్వ కాలపు ఆది ఆంధ్ర పెద్దలలో నొకరు. స్వంత వ్యవసాయము వలన జీవించు చుండెడి వారు. దడాల పేటలో ఆది ఆంధ్రు లందరు వీరి ఆజ్ఞలను శిరసావహించెడి వారు. పేటలో ఐకమత్యము ఏర్పడియుండుటకు వీరు తీవ్రమైన కృషి చేసినారు. శ్రీ రెయ్యా కృష్ణస్వామి, శ్రీదున్నా కమలనాభం, శ్రీ పామువీరన్నగారు, మొదలైన పెద్దలతో వీరు సహకరించి పనిచేసినారు. వీరు బహుశా 1960సం॥ర ప్రాంతమున చనిపోయి యుండవచ్చును.

**30. శ్రీ కాసి రామన్నగారు :-** వీరు బహుశా 1900 సం॥ర ప్రాంతమున జన్మించి యుండవచ్చును. బర్మాలో ఉద్యోగము చేయు చుండెడివారు. స్వగ్రామమునకు తిరిగి వచ్చునప్పుడు గ్రామ అభివృద్ధికి కృషి చేసెడి వారు. వీరిలో న్యాయము,పక్షపాత రాహిత్యము మూర్తీభవించి యుండెడివి. విద్య నభ్యసించి అభివృద్ధికి వచ్చుచున్న ఆది ఆంధ్ర యువకులకు వీరు ఆర్థిక సహాయము చేసెడి వారు. ధైర్యసాహసములతో చేబట్టిన న్యాయమైన కార్యములను సాధించెడివారు. వీరు 1956 లో చనిపోయినట్లు తెలియు చున్నది.



**'చరిత్ర' ను చదవనివాడు 'చరిత్ర' ను సృష్టించలేడు**

**- డా బి.ఆర్. అంబేద్కర్**

# ఆది ఆంధ్ర ప్రబోధము

3వ భాగము

## యానాం ఆది ఆంధ్ర విద్యాధికుల యొక్కయు ఉద్యోగస్తుల యొక్కయు చరిత్ర

**1. శ్రీ కొర్మాటి వెంకయ్య గారు :-** పూర్వ కాలమున ఆంధ్ర దేశమున ఆది ఆంధ్ర జాతీయులలో నెచ్చటను ఉన్నత విద్య లేని తరుణములో శ్రీ కొర్మాటి వెంకయ్యగారు ఫ్రెంచిలో "బ్రెవె" (ఇంటర్మీడియేటు) పరీక్ష లో నుత్తీర్ణులైనారు. వీరు ఆజానుబాహులు, ఫ్రెంచి భాషలో గొప్ప ప్రతిభను సంపాదించినారు. ఇండోచైనా సైగన్ నగరమున కస్టమ్సు సూపర్నెంటు ఉద్యోగము ను చేపట్టి చాలధనము సంపాదించినారు. యానాంలో పేదలైన ఆది ఆంధ్ర స్త్రీపురుషులకు వీరు ప్రతి సంవత్సరము కొంత ధనమును వస్త్రములను దానము చేసెడివారు. "ఆది ఆంధ్ర" పత్రిక సహాయార్ధము 1939లో వీరు వందరూపాయ లిచ్చినారు. వీరు బహుశా 1948లో చనిపోయి ఉండవచ్చును.

**2. శ్రీ దున్నా వెంకట రత్నం గారు :-** బహుశా వీరు 1885 సం॥ర ప్రాంతమున జన్మించి యుండవచ్చును. వీరు శ్రీ దున్నా చిన నాగయ్య గారి జ్యేష్ఠ పుత్రులు. పుదుచ్చేరిలో ఫ్రెంచి "బ్రెవె సుపీరియరు " (బి.ఎ) పరీక్షలో నుత్తీర్ణులైనారు. అప్పటికి ఆంధ్ర రాష్ట్రమున యింత ఉన్నత విద్యను బొందిన ఆది ఆంధ్రులు లేరని చెప్పవలసి యున్నది. వీరు ఇండోచైనాలో కళాశాల యందు మహా మహోపాధ్యాయ పదవిని జేబట్టినారు.స్వదేశమునకు వచ్చిన తరువాత స్వజాతి సమస్యల పరిష్కారమునకై కృషిచేసినారు. 1926లో చెయ్యేరు గ్రామమున జరిగిన తూ॥గో॥జిల్లా ఆది ఆంధ్ర సభకు హాజరై జాతీయులకు చక్కని సందేశము నందజేసినారు. జిల్లా సంఘ వ్యవహారముల సందర్భమున శ్రీ గొల్ల చంద్రయ్య, శ్రీ కుసుమ వీరాస్వామి గార్ల మధ్య తగాదా లేర్పడియున్న సమయమున వారిద్దరి మధ్య మైత్రి నేర్పాటు చేయుటకు వీరుచాలా కృషి చేసినారు. వీరు 1966 లో చనిపోయినారు.

**3. శ్రీ కాసి విశ్వనాధం గారు :-** వీరు శ్రీకాసి తాతయ్య గారి కుమారులు,పి.ఆర్.కాలేజీలో పట్టభద్రులైనారు.హైదరాబాదులో సెక్రటేరియటునందు అసిస్టెంటు శెక్రటరీగా పనిచేసి రిటైరు అయినారు. షెడ్యూలు జాతి ఉద్యోగస్థుల

సంక్షేమ సంఘ అధ్యక్షునిగా వీరు ప్రశంసనీయమైన సేవ నొనరించినారు. వీరు హైదరాబాదులోనే నివాస మేర్పరచుకున్నారు.

**4. శ్రీ పాము ప్రసాదరావుగారు :-** వీరు శ్రీపాము వీరన్న గారి జ్యేష్ఠ పుత్రులు. వీరు బి.ఇ.(యింజనీరింగు) పట్టభద్రులై ప్రస్తుతము కాకినాడ ఇంజనీరింగు కాలేజీలో పనిచేయుచున్నారు. దానధర్మము లందు పేరు ప్రఖ్యాతుల బడసినారు. స్వజాతీయుల సభలకు, సత్కార్యములకు వీరువిరివిగా విరాళముల నిచ్చుచుందురు.

**5. శ్రీపంతగడ భైరవమూర్తి గారు :-** వీరు శ్రీ పంతగడ రామస్వామి గారి జ్యేష్ఠ పుత్రులు, శ్రీ కొంకే నేరుళ్ళు గారికి మేనల్లుడు, శ్రీనేరుళ్ళ గారి ఆర్థిక సహాయమువలన వీరు ఇంజనీరింగు పట్టభద్రులైనారు. ఆది ఆంధ్రులలో వీరు రెండవ ఇంజనీరింగు పట్టభద్రులు. ఇంజనీరింగులో ఉన్నత విద్యకై ప్రభుత్వము వీరిని అమెరికాకు పంపించింది. ఇంజనీరింగు ఉద్యోగమున వీరు గొప్ప స్థానమాక్రమించవలసి యుండెను. కాని కులతత్వము వలన వీరికి తీరని అపకారము జరిగినది.కాకినాడ ఇంజనీరింగు కళాశాలలోప్రొఫెసరు పదవి నిర్వహించినారు. అచ్చటనే హృద్రోగము వలన హఠాత్తుగ చనిపోయినారు.

**6. శ్రీ పంతగడ బాలకృష్ణగారు :-** వీరు శ్రీ పంతగడ రామస్వామిగారి తృతీయ పుత్రులు. బహుశా 1919 సం॥ర ప్రాంతమున జన్మించి యుండవచ్చును. వీరు పి.ఆర్.కాలేజీలో హైస్కూలు లో ఎస్. ఎస్.ఎల్.సి. పరీక్షలో నుత్తీర్ణులైనారు. వీరును వీరి సతీమణి శ్రీమతి శేషమ్మ గారును రాజమండ్రిలో శ్రీ టి.బుల్లెయ్య గారు నడుపుచున్న గురుకుల విద్యాసంస్థలో ఉపాధ్యాయులుగ కొంతకాలము పని చేసినారు. తరువాత శ్రీ బాలకృష్ణ గారు బి.డి.వో ఉద్యోగములో ప్రవేశించినారు. స్వజాతి సేవ వీరికి ఉగ్గుపాలతో బోసిన విద్య. వీరు మంచి కవి.గాయకులు, కొన్ని గ్రంధములను రచించినారు, వీరు సతీమణి శ్రీమతి శేషమ్మగారు. ఠాగూరుగారు రచించిన గీతాంజలిని తెలుగులోకి తర్జుమా చేసినారు. బాలకృష్ణ గారు ఉద్యోగములో నున్నను ఆది ఆంధ్రులకు ఉపకారము జేయుచు, స్వజాతి అభ్యున్నతికి కృషి చేయుట విడిచి పెట్టలేదు. అందువలన అగ్రజాతి ఉద్యోగస్తులు వీరిపై పగబట్టి కొన్ని యిక్కట్టలను గలుగ జేసినారు. వీరు 1973లో ఉద్యోగము నుండి విరమించి,ద్విగుణీకృత దీక్షతో స్వజాతి సేవ చేయు చున్నారు. వీరికి పరమేశ్వరు డాయురారోగ్య భాగ్యము లొసగి రక్షించుగాక! వీరు ప్రస్తుతము ఏలూరులో నివాస మేర్పరచు కొన్నారు.

**7. శ్రీ జాలా రామమూర్తి గారు :-** వీరు శ్రీ బచ్చల సూరన్నగారి మేనల్లుళ్ళు, పి.ఆర్.కాలేజీలో పట్టభద్రులై రెవెన్యూ డిపార్టుమెంటులో ఉద్యోగము చేసినారు. డిప్యూటీ తహాశ్శీలుదారు పదవి నుండి రిటైరు అయినారు.

**8. శ్రీ చింతకాయల పావనమూర్తి గారు :-** వీరు శ్రీ చింతకాయల శ్రీరాములుగారి జ్యేష్ఠపుత్రులు. మహామేధావులు. జాతియందఖండమైన అభిమానము కలవారు. వీరు ఎం.ఏ పరీక్షలో నుత్తీర్ణులై విశాఖపట్టణము ఆంధ్ర విశ్వవిద్యాలయ కళాశాలలో మహా మహోపాధ్యాయ పదవిని నిర్వహించినారు.

డా॥ అంబేద్కర్ గారి యెడల వీరికి అచంచలమైన భక్తి కలదు. అంబేద్కర్ గారు రచించిన గ్రంథములన్నియు పూర్తిగా వీరు చదివినారు. విశాఖ పట్టణమందును, పరిసర ప్రదేశములందును వీరు నిమ్నజాతుల కొనరించిన ఉపకారము లెన్నియో కలవు.ఒకప్రక్కనుఉద్యోగధర్మములను నెరవేర్చుచు,ఇంకొకప్రక్కనుపెద్యాల్లుజాతుల సర్వతో ముఖాభివృద్ధికి వీరు నిరంతరము దీక్షతో కృషి చేయు చున్నారు. వీరిని ఆంధ్ర "అంబేద్కర్" అనడంలో అతిశయోక్తి ఉండ నేరదు. అంబేద్కరు గారి వలె వీరుబౌద్ధ మతమును స్వీకరించి, విశాఖపట్టణమున కొంతమంది నిమ్నజాతీయులను ఆ మతములోకి ప్రవేశపెట్టినట్టు తెలియుచున్నది. వీరి ప్రతిభను గుర్తించి "వీరిని హైదరాబాదు" అంబేద్కరు కాలేజీప్రిన్సిపాల్‌గా నియమించినారు. ఇదియానాం ఆదిఆంధ్రులకేగాక, ఆంధ్రప్రదేశ్ నిమ్న జాతీయులందరికి గర్వ కారణము. వీరు స్వగ్రామమైన యానాం ఆది ఆంధ్రులకు గూడ సేవ చేయుచున్నారు. వీరు ప్రస్తుతము ఆంధ్ర విశ్వ విద్యాలయ సెనెటు సభ్యులుగ వ్యవహరించుచున్నారు. వీరిని భగవంతుడు రక్షించుగాక ! ఈయన ఆంధ్రప్రదేశ్ లో ప్రముఖ అంబేద్కర్ వాదిగా వెలుగొందుతున్నారు. అంబేద్కర్ మిషన్ అధ్యక్షులుగాను,, విశాఖపట్నం అంబేద్కర్ మెమోరియల్ భవన ట్రస్టీకి ఈయన అధ్యక్షులుగా ఉన్నారు. అక్కడ అంబేద్కర్ నగర కాలనీకి ఆయన కృషి చేశారు.

ఆయన ఆంధ్రా యూనివర్శిటీలో అధ్యాపకులుగా పని చేసి, పదవీ విరమణ చేసారు. ఆంధ్రా యూనివర్శిటీలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ఎన్నో సేవలు చేశారు. ఉత్తరాంధ్ర జిల్లా లు, శ్రీకాకుళం, విజయనగరం, మరియు విశాఖపట్టణం, జిల్లాలో అంబేద్కర్ ఉద్యమాన్ని రగిలించిన వ్యక్తిగా పావనమూర్తి గారిని ఆ ప్రాంత ప్రజలు కొని యాడుతున్నారు. ఆయన తన స్వగ్రామం యానాంతో సంబంధాలు కలిగి ఉన్నారు. ఆయన 1954లో జరిగిన ఫ్రెంచి విలోనోద్యమంలో ఫ్రెంచిని ఎదిరించి

పాల్గొన్నారు. ఆయన నేతృత్వములో నెల్లి సాంబమూర్తి, పొనుగుమట్ల ఈశ్వరరావు, చెల్లి కృష్ణమూర్తి, మోరంపూడి కుటుంబరావు, కొప్పుల కృష్ణమూర్తి, లాంటి యువకులు విలీనోద్యమ నాయకుడగు దడాల రమణయ్యతో కలిసి పని చేసినట్లు పెద్దలు చెబుతున్నారు.

**9. పొనుగుమట్ల ఈశ్వరరావు గారు :-** వీరు ఇంజనీరింగులో ఎం.ఇ. డిగ్రీని పొందినారు. ఆది ఆంధ్రులలో యిటువంటి ఉన్నతమైన డిగ్రీని పొందినవారిలో వీరే ప్రథములై యుండవచ్చును. వీరికి వినయము, నమ్రత పుట్టుకతో వచ్చినట్లు తోచు చున్నది. వీరు అంబేద్కర్ గారి యందు భక్తి, అభిమానము కలవారు. ఇంజనీరింగు విద్యార్థిగా నున్న సమయములలో అంబేద్కర్ గారి జయంతి, వర్థంతి సభల నేర్పాటు చేయించెడివారు. యానాం ఆది ఆంధ్రుల అభివృద్ధికి వీరనేక విధముల సహాయము చేయు చున్నారు. వృద్ధులైయున్న పూర్వకాలపు ఆది ఆంధ్రుల సంఘ సేవకులకు వీరు ఎల్లప్పుడు సహాయము చేయు చుందురు. ప్రస్తుతము వీరు కాకినాడ జిల్లా పరిషత్తు అసిస్టెంటు ఇంజనీరుగా నున్నారు. వీరిని పరమేశ్వరుడు రక్షించుగాక. ఈయన అంబేద్కర్ అనుయూయులు. ఈయన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు తదుపరి సూపర్నెంటు ఇంజనీరుగా పని చేసి పదవీ విరమణ చేసారు. తన పదవీ కాలంలో దళితుల ఉన్నతికై పాటు పడ్డారు. వందలాది దళిత యువకులకు ఉద్యోగాలు ఇచ్చారు. తన స్వగ్రామం పట్ల ఉన్న ప్రేమ అనురాగం, కారణంగా ప్రతీ ఏడాది సంక్రాంతికి యానాం వచ్చి తన పుట్టిన రోజు పెద్దపండగ రోజున కోలాహలంగా జరుపుకుంటున్నారు. ఆయనకు ముగ్గురు ఆడపిల్లలు. ఇద్దరు అబ్బాయిలు . ఆఖరు అమ్మాయి పొనుగుమట్ల భారతి ఐ.ఏ.యస్.కి ఎంపికైన సందర్భములో యానాం పురజనులు ఆమెను, ఆమెభర్త ఇన్‌కంటాక్సు కమీషనర్ సుమన్‌లను ఘనంగా సన్మానించినారు. ఆమె గుజరాత్ లో కలెక్టరు గా ఉద్యోగం చేస్తున్నారు. ఆయన రెండో కుమారుడు పొనుగుమట్ల రామ్‌జీ ఐ.పి.యస్. రాజస్థాన్ కేడరుకి ఎంపిక కాబడ్డారు. ఆయన ఎస్.పి.గా ఉన్నారు. ఇతర పిల్లలు, అల్లుళ్ళు చాలా పెద్ద పెద్ద ఉద్యోగాలలో ఉన్నారు.

**10 .శ్రీచెల్లే కృష్ణారావు గారు :-** వీరు కాకినాడ పి.ఆర్.జి. స్కూలులో ఎస్.ఎస్.ఎల్.సి ప్యాసైనారు. డ్రాయింగు పరీక్షలో ఉత్తీర్ణులై యానాం గవర్నమెంటు బాలుర హైస్కూలులో ఉపాధ్యాయులుగ పని చేయుచున్నారు. స్వజాతియందు వీరికి అపారమైన ఆదరాభిమానములు కలవు. ఉద్యోగ ధర్మములను నెరవేర్చుచు సావకాశము న్నంత వరకు స్వజాతీయులకు సహాయము చేయుచున్నారు. అంబేద్కరు

గారియందు వీరికి భక్తి ప్రపత్తులు కలవు. అంబేద్కరు చరిత్రను తెలుగులో రచించిన శ్రీ ఇ.వి.చిన్నయ్య గారిని సన్మానించి, వారికి కొంత నిధిని యిప్పించినారు. జాతి వృద్ధ నాయకులయందు వీరికి గొప్ప గౌరవము కలదు. వీరిని భగవంతుడు రక్షించుగాక !

## గ్రంధకర్త పాము రామమూర్తి గారి చరిత్ర

వీరు 1905 సం॥మున శ్రీ పాము రామయ్య, సత్తెమ్మ అను పుణ్య దంపతులకు తృతీయ పుత్రునిగ జన్మించిరి.

యానాం మిడిల్ స్కూలులో మూడవ ఫారం ప్యాసైతిరి. తరువాత పెద్దాపురం, సామర్లకోట, పిఠాపురం హైస్కూలులో చదివి స్కూలు ఫైనలు పరీక్షలో నుత్తీర్ణులైరి, కాకినాడ పి.ఆర్.కాలేజీలో చదివి 1930లో పట్టభద్రులైరి, ప్రభుత్వోద్యోగము నకై ప్రయత్నించక జాతి సేవ నిమిత్తముపి.ఆర్.సి.స్కూలులో ఉపాధ్యాయ పదవిని జేబట్టితిరి. తూ॥గో॥జిల్లా ఆది ఆంధ్ర సంఘమును పునరుద్ధరించి, శ్రీగెద్దాడ బ్రహ్మయ్య, శ్రీ ఈలి వాడపల్లి, శ్రీగుదే ఎబ్రాం, శ్రీనక్కా వెంకట రెడ్డి మొదలైన వారి సహకారముతో జిల్లా అంతటా బ్రహ్మాండమైన ఉద్యమమును నడిపితిరి. నా ఉద్యమము ఇటు ప్రజలలోను, అటు ప్రభుత్వములోనూ గొప్ప సంచలనము కలిగించినది. దాని ఫలితముగ ఆది ఆంధ్రులకు ప్రభుత్వ మెన్నో ఉపకారములు చేసినది. వీరు 5సంవత్సరములు జిల్లా బోర్డు సభ్యునిగను,10 సంవత్సరములు కాకినాడ పురపాలక సంఘ సభ్యునిగను, 11సంవత్సరములు ఆంధ్ర యూనివర్శిటీ సెనెట్ సభ్యునిగను, నాలుగు సంవత్సరములు మద్రాసు లేబరు అడ్వైజరీ బోర్డు సభ్యునిగను వ్యవహరించి స్వజాతీయుల కనేక ఉపకారములను జేసితిరి. అంబేద్కరు గారి యెడల అచంచలమైన భక్తితో ప్రవర్తించితిరి. అంబేద్కరు గారినికాకినాడకు రప్పించి. మహాసభనేర్పాటు చేసితిరి. 1951 లో కాంగ్రేసులో జేరితిరి. కాంగ్రేసు సంఘము వీరిని 1951లో కాకినాడ నియోజక వర్గమున అసెంబ్లీ రిజర్వు స్థానమునకు నియమించినది. వారి దురదృష్టవశమున నాటి యెన్నికలందు కమ్యూనిస్టులకు విజయములభించింది. వీరు 1960లో రిటైరు అయినారు. జాతిసేవ చేయుటయే వీరి ధ్యేయము. "ఆది ఆంధ్ర జాతీయ గీతములు ", "హరిజనోద్యమము" "బాబు జగజ్జీవన్ రామ్ జీవిత చరిత్ర" "రాష్ట్ర హరిజన నాయకుల చరిత్ర" అను గ్రంధములను వ్రాసి, అచ్చు వేయించి స్వజాతీయుల కందజేసితిరి. ఇంకను నిమ్న జాతులను గురించి పెక్కు గ్రంధములు

వ్రాయవలసి యున్నది."ఆది ఆంధ్ర" "ఆది హిందు" "ఆది శక్తి" అను పత్రికలను నడిపితిరి.

**12. మోకా మోహనరావు :-** ఈయన మోకా తాతయ్యగారి ఏకైక పుత్రుడు. చిన్నప్పటి నుండి డా॥అంబేద్కర్ ఉద్యమం లో పని చేశారు. విద్యార్థి దశలోనే శ్రీ దీనజన పోషక సమాజానికి సేవలు అందించారు. నిమ్న జాతుల ఆత్మ గౌరవం కొరకు వారి సంక్షేమం గురించి కూడా పోస్టలు శాఖలో పనిచేస్తూ కూడా అనేక ఉద్యమాలు నిర్వహించారు. సర్వీసులో కులహింసకు గురైనా మొక్కవోని ధైర్యముతో సవర్ణ హిందువుల ఆగడాలను ఎదుర్కొన్నారు. కడకు పోస్టుమాస్టరుగా వాలంటరీ రిటైర్డుమెంటు తీసుకున్నారు.

ఆతరువాత డా॥అంబేద్కర్ సంక్షేమ సంఘానికి అధ్యక్షులుగా ఎక్కువ కాలం పనిచేశారు. ప్రభుత్వానికి అనేక మహాజర్లు పంపించి దళితుల అభివృద్ధికి పాటు పడ్డారు. అంబేద్కర్ నగర గ్రామానికి ప్రధాన గ్రామ పెద్దగా సుమారు 10సంవత్సరాలకు పైగానే వ్యవహరించి, గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఆయన సతీమణి గుణరత్నం అకాల మృత్యువుకు గురైనా దు:ఖాన్ని దిగమింగుకుని, ఆమె పేరున అనేక మంది విద్యార్థులకు ప్రతీ యేటా నోటుబుక్స్ ఉచితంగా తన సొంత సొమ్ముతో పంపిణీ చేస్తూ, ఫీజులు చెల్లించలేని దళిత విద్యార్థులకు చందాలు ప్రోగుచేసి వారిని చదివించారు. అంబేద్కర్ సాహిత్యాన్ని ప్రచారం చేస్తూ దళిత కవుల పుస్తకాలకు దళిత గ్రామాలలో విక్రయించి కవులను పోషిస్తున్న అభ్యుదయవాది.

ఆయనకు పద్మజ అనే కుమార్తె ఉన్నారు. ఆమె భర్త కుసుమ అంబేద్కర్ ఉన్నత (ONGC ) ఉద్యోగంలో ఉంటూ మామగారి ఆలోచనలను అద్దం పట్టే లా ఆయన సహకరించడం ముదావహం.

**13. దుగ్గుదుర్తి అప్పారావు :-** గౌ॥ దుగ్గదుర్తి సుబ్బారావు మరియు గౌరమ్మల పుణ్యదంపతులకు రెండవ సంతానము గా అప్పారావు గారు అంబేద్కర్ నగరులో జన్మించారు. విద్యాభివృద్ధి యానాంలోనే సాగింది. అనంతరం ఆయన భారత సైన్యంలో ప్రవేశించి దేశ సేవకు అంకిత మయ్యారు. మిలటరీ సర్వీసు పూర్తి చేసిన తరువాత చమురు మరియు సహజవాయువులు (ONGC ) సంస్థ లో పని చేసి రిటైర్డు అయినారు.

ఆయన చిన్ననాటి నుండియు సమాజసేవ పట్ల అమితమైన శ్రద్ధ చూపించారు. శ్రీ దీన పోషక సమాజ అధ్యక్షులు గా, పాతభవనాన్ని పడగొట్టి, కొత్త

భవనాన్ని నిర్మించడంలో అతి కీలక పాత్ర పోషించారు. అంబేద్కర్ గ్రామ మంతా కలిసికట్టుగా శ్రీ మల్లాడి కృష్ణారావుగారి విజయానికి 1996 ఎన్నికలలో కృషి చేశారు. సమాజానికి కొంత ఆర్థిక సహాయం అందించారు. అదే విధముగా శ్రీ కంచెర్ల శివరామ కృష్ణయ్యగారు అంబేద్కర్ నగర్ తరపున టెండర్లు వేసి, చెరువునీరు తోడగా వచ్చిన 1.80 లక్షలు, గ్రామ పెద్ద మోకా మోహనరావు గారు అంబేద్కర్ సంక్షేమ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు, పొనుగుమట్ల విష్ణుమూర్తి గారు ఈ సొమ్మును అప్పారావు గారికి అప్పగించారు. ఈసొమ్ముతో బాటు అప్పారావు గారు గ్రామాలలో చందాలు వసూలు చేసి చాలా కష్టించి, నూతన భవనాన్ని నిర్మించిన విషయం అందరికీ తెలుసు. ఇప్పటికి కూడా తన హయాంలో సమాజ భవనానికి మొదట అంతస్తు నిర్మించడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. దళిత జాతులకు సేవ చేయాలని కోరుకుంటున్న అప్పారావు గార్కి శ్రీ దీన పోషక సమాజ బాధ్యత ఏకగ్రీవంగా అప్పగించారు. ఆయన తన బాధ్యతలు సక్రమంగా విమర్శలు రాకుండా సమాజ సభ్యుల ఆశలన్నీ విరుద్ధంగా కాకుండా జాతి ఐక్యతను కాపాడుతూ, శ్రీ దీనపోషక సమాజమును మరింత అభివృద్ధిపరచగలరని ఆశిస్తున్నాము.

**14. శ్రీ జల్లి రాఘవేంద్రరావు :-** గౌ॥ జల్లి వెంకటరెడ్డి గారి కుమారుడు జల్లి రాఘవేంద్రరావు సమాజ సేవకులుగా గుర్తింపు పొందారు. శ్రీ దీనపోషక సమాజానికి అనేక పదవులలో సేవలను అందించారు. దేవాలయ కార్యక్రమాలకు తన సహాయాన్ని అందిస్తూ, యువకులను ప్రోత్సహిస్తూ అంబేద్కర్ నగర గ్రామ పురోభివృద్ధికి అనేక విధాలా సహకరించారు. ఆయన ఆది ద్రావిడ అభివృద్ధి కార్పరేషన్ (PADCO) కి ఛైర్మన్‌గా వ్యవహరించి నిరుద్యోగులైన దళిత యువకులకు ఉపాధి కల్పన చేయడంలో ఎంతో కృషి చేసారు. ఆయన మరింత సేవలు ఈ గ్రామ ప్రజలకు అందించగలరని ఆశిద్దాం.

**15. శ్రీ కాశి కృష్ణ :-** ఈయన విద్యార్థి దశ నుండి అంబేద్కర్ అభ్యుదయ వాదిగా, వితరణశీలిగా దళిత ప్రజలకు ముఖ్యంగా బొంబాయిలో ఎంతో గౌరవం పొందిన వ్యక్తి. దేశంలో జరిగిన అనేక దళిత ఉద్యమాలలో ఆయన పాల్గొనేవారు. ఈ ఉద్యమాల కారణంగా ఆయన ఇండియన్ ఎయిర్‌లైన్స్‌లో చేసే ఉద్యోగం కూడా త్యజించి దళిత జాతుల ఉన్నతికి పాటు పడ్డారు. ప్రస్తుతం దుబాయిలో ఉద్యోగం చేస్తూ కూడా ఇండియాలో జరుగుతున్న దళిత ఉద్యమాలకు వెన్నుదండగా ఉంటూ ఆర్థికంగా అనేకవిధాలా ఆదుకొంటూ అంబేద్కర్ ఆలోచనలలో నడుచు కుంటూ మన అంబేద్కర్ నగర్‌కి గౌరవం తెస్తున్నారు.

## ప్రముఖకవివేదులశ్రీరామశర్మ(శిరీష) కలంలో
## పానుగుమట్ల విష్ణుమూర్తి సంక్షిప్త జీవితచరిత్ర...

ఈయన పానుగుమట్ల మీరమ్మ, తాతయ్యదంపతులకు మూడవ పుత్రునిగా యానాంలో ఆది ఆంధ్రపేటలో జన్మించారు. ప్రాథమిక విద్య సెంట్రల్ బోయస్ స్కూలు,హైస్కూలు, యానాం లో జరిగింది. పి.యు.సి, విశాఖపట్టణం ఏ.వి.ఎన్.కాలేజీ నందు, డిగ్రీ పి.ఆర్.కాలేజీ కాకినాడ, యం.ఏ.(ఇంగ్లీషుసాహిత్యం) ఆంధ్రా యూనివర్శిటీ నుండి పొందారు.

చిన్నప్పటి నుండి అంబేద్కర్ అనుయాయుడిగా ఉన్న విష్ణుమూర్తి 1974లో చేస్తున్న కాలేజీ ఉద్యోగానికి రాజీనామా యిచ్చేసి, పూర్తి సమయం దళితుల సంక్షేమానికి వెచ్చించారు. 25-5-1975 న రొఖం సాహెబ్ -సుబ్రహ్మణ్యం దంపతుల ఏకైక కుమార్తె సుగుణను, బుద్ధ జయంతి రోజున ప్రముఖ సంఘ సంస్కర్త గోరా గారి అధ్యక్షతన వివాహమాడారు. జీవనోపాధికి సిద్దార్ధ ప్రింటింగు ప్రెస్‌ను స్థాపించి, దళితుల సమస్యలపైఅనేక ప్రచురణలు చేసి ప్రజలను జాగృతి పర్చారు. డా॥అంబేద్కర్ సంక్షేమ సంఘాన్ని స్థాపించి, యానాం ప్రాంతంలో గల వివిధ ఉపకులాలను, గ్రామాలను సమీకరించి ఏకైక ఎస్సీ సంఘాన్ని స్థాపించారు. 7-5-1976లో అప్పటి పుదుచ్చేరి లెఫ్టినెంటు గవర్నర్ స్వర్గీయ చెడ్డీలాల్‌ను శ్రీ దీనపోషకసమాజ కార్యదర్శి గా ఉన్న విష్ణుమూర్తి అంబేద్కర్ జయంతికి ఆహ్వానించి నిమ్న జాతుల సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. ఆయన సహాయముతో ఎస్సీ బాల బాలికలకు హాస్టల్స్ కట్టించారు. ఎస్సీ విద్యావంతులకు రిజర్వేషన్ అమలు చేసేలా తీవ్ర వత్తిడి తెచ్చి, వందలాది ఎస్సీలు ప్రభుత్వ ఉద్యోగాలలో చేరేలా చాలా కృషి చేశారు. అలాగే వ్యవసాయ కూలీలనుఆది ఆంధ్ర ఫీల్డు కోపరేటివ్ సొసైటీలు, దరియాల తిప్ప, ఫరంపేట మరియు కనకాలపేటలలో రిజిష్టరు చేయించి ప్రభుత్వ భూములు సుమారు 400 ఎకరాలు ఎస్సీలకు సేద్యం కొరకు ఇప్పించారు. ఆయన ఒక్క సెంటు భూమి కూడా తీసుకోక పోవడం ఆయన నిస్వార్ధ సేవకు ప్రతీకగా నిలచింది. డా॥ అంబేద్కర్ సంక్షేమ సంఘం ద్వారా యానాంలో ప్రతి ఎస్సీ కుటుంబము ఎన్నో ఫలాలు పొందినవి అనడం లో ఆశ్చర్యం లేదు.

ఆయన సేవలను పుదుచ్చేరి ప్రభుత్వం మరియు కేంద్రం గుర్తించి అంబేద్కర్ సంక్షేమ సంఘానికి 1985 భారత ప్రభుత్వ గుర్తింపు వచ్చింది. అనేక ప్రభుత్వ కమిటీలలో ప్రభుత్వ కమీషన్ మెంబరుగా ఆయన పని చేసి, అపార గౌరవం గడించారు.

ఆయనకు ముఖ్యంగా చెడ్డీలాల్, బాబూ జగజ్జీవన్ రామ్, బి.పి.మౌర్యా, రామ్ విలాస్ పాశ్వన్ మొదలగు ప్రముఖులు ఆయన సేవలను శ్లాఘిస్తూ వ్రాసిన లేఖలు ఆయన నిస్వార్థ సేవలకు అద్దం పట్టాయి. 1991లో డా॥ అంబేద్కర్ సెంట్రల్ సెంటనరీ కమిటీ లో పుదుచ్చేరి నుండి విష్ణుమూర్తిని ఆనాటి ముఖ్యమంత్రి డి.రామచంద్రన్ సిఫారసు చేసారు. అప్పుడే రామవిలాస్ పాశ్వాన్ తో కలసి పనిచేసి, సెంట్రల్ ఫండు నుండి రు.1.50లక్షలు మంజూరీ చేయించి యానాం పాత బస్టాండులో డా॥ అంబేద్కర్ కాంశ్య విగ్రహాన్ని నెలకొల్పుటలోవిష్ణుమూర్తి అమోఘమైన కృషి చేశారు. ఆ విగ్రహాన్ని వి.వైద్యలింగం ఆనాడు ముఖ్యమంత్రి గారు ఆవిష్కరించారు. నిర్మాణంలో అధికార్ల శ్రద్ధ లేనందున అనతి కాలంలోనే అది పాడవడం, దాని స్థానం లోనే కొత్తదానిని లోకసభ స్పీకరు బాలయోగి ఆవిష్కరించడం జరిగింది. ఎస్సీ గ్రామాల పేర్లు -అంబేద్కర్ నగర్, భీమ్ నగర్, వికాశ్ నగరులుగా, కులాలపేరులపై ఉన్న ఎస్సీ గ్రామాలకు నూతన పేర్లు పెట్టి గెజిటెడ్ నోట్‌పై చేయించారు.

ఆయన సమాజ సేవలు గుర్తించి ఎన్నో అవార్డులుతో ఆయనను సన్మానించారు. 24 సెప్టెంబరు 1995 ఆయనకు డా॥ అంబేద్కర్ విశిష్ట సేవా అవార్డును అప్పటి కేంద్ర మానవ వనరులమంత్రి మాధవరావ్ సింధియా, న్యూఢిల్లీలో ప్రధానంచేసి సన్మానించారు. 2001 విష్ణుమూర్తికి డా॥ అంబేద్కర్ జాతీయ అవార్డును అప్పటి గవర్నరు సురాజ్ భాన్, బాబూ పరమానంద్, సంయుక్తంగా ప్రధానం చేశారు. దీనిని రాష్ట్రపతి కె.ఆర్.నారాయణన్, ప్రధానం చేయవలసి ఉంది. అనారోగ్యం వలన ఆయన రాలేదు. 21 ఫిబ్రవరి 2002లో యానాంలో అప్పటి లోకసభ స్పీకర్ బాలయోగి గారు విష్ణుమూర్తిని ఘనంగా సన్మానించారు. జాతీయ అవార్డు వచ్చిన సందర్భమున 12-3-2002 అప్పటి ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామి పుదుచ్చేరిలో ఏర్పాటు చేసిన సభలో విష్ణుమూర్తిని ఘనంగాసన్మానిస్తూ రూ.20,000 ప్రభుత్వం పర్సు ప్రధానం చేసింది. భారత సాహిత్య అకాడమీ ఆయన జీవిత చరిత్రను వ్యాసం 1464పేజీలో ప్రముఖముగ ప్రచురించబడినది. రిఫరెన్స్ ఆసియా, ఆసియా/అమెరికా హూ ఈజ్ హూ పుస్తకాలలో కూడా ఆయన జీవిత విశేషాలను ప్రముఖంగా ప్రచురించడం పుదుచ్చేరి తెలుగు వారికే గర్వకారణం.

**సాహిత్య సేవ :-** ఆయన సాహిత్యం ద్వారా అద్భుతాలు సాధించారు. రిజర్వేషన్ పుట్టు పూర్వోత్తరాల పై పుస్తకం వ్రాసారు. మంచి ఆదరణ పొందింది.

దళిత వాయిస్ ఎడిటర్ వి.టి. రాజశేఖర్ శెట్టి(బెంగుళూరు) విష్ణుమూర్తికి మంచి మిత్రులు. ఆయన కోరిక మేరకు రాజశేఖర్ వ్రాసిన "**క్రైస్తవులు - దళిత** విమోచన" ఆంగ్ల గ్రంధాన్ని తెలుగులో అనువదించి, ముద్రించారు. ఆయన వ్రాసిన అనేక వ్యాసాలు, రేడియో ప్రసంగాలు ఒక సంపుటిగా ప్రచురించారు. డా॥బాబా సాహెబ్ రాజ్యాంగ పరిషత్‌లో చేసిన ప్రసంగాలు అనువదించి ముద్రణలో ఉంచారు.

ఆయన నిర్భయత్వం గలిగిన జర్నలిస్టు. రామోజీరావు మొదటి సారిగా ఈనాడులో విష్ణుమూర్తికి సబ్-ఎడిటరుగా విశాఖపట్టణంలో అవకాశం యిచ్చారు. ఎడిటర్ ఎ.బి.కె.ప్రసాద్ కొన్నాళ్ళు రిపోర్టరుగా పంపించారు. తొలుత తాళ్ళరేవు యానాం, ముమ్మిడివరం నియోజక వర్గాల ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. కొన్నాళ్ళు యు.ఎన్.ఐ.కి న్యూస్ ఏజన్సీకి రిపోర్టర్లు గా న్యూఢిల్లీ ప్రధాన కార్యాలయానికి వార్తలు ఇంగ్లీషులో పంపేవారు. ఆంధ్ర ప్రభ ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లలో **10**సంవత్సరములు రిపోర్టరుగా చేసారు. ఈ పేపర్లో విష్ణుమూర్తి మంచి గుర్తింపు, మన్ననలను పొందారు. వేజ్ బోర్డు విధానం వల్ల ఆయన రాజీనామా చేసి **1986**లో జనమిత్ర పత్రికను ఏప్రిల్ **14 1986** నుండిఇప్పటి వరకు క్రమంగా ప్రచురించబడుతూనే ఉంది. ఆ చిన్న పత్రికను **1995** నంది అవార్డు ఇచ్చి ఉత్తమ రాజకీయ వార్తా పత్రికగా ఎంపిక చేసి విజయవాడ లో సన్మానం చేశారు. ఆయన ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు సంఘం తూర్పుగోదావరి జిల్లాకు, ప్రధాన కార్యదర్శి కొన్నాళు అధ్యక్షులు, అలాగే రాష్ట్ర కార్య వర్గంలో పని చేశారు.ఈయనకు "కలైమామణి"రాకపోవడం విచిత్రమే!

ఇప్పుడు చిన్న పత్రికల జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శిగానూ, భారతీయ దళిత సాహిత్య అకాడమీ, పుదుచ్చేరి కేంద్రపాలిత అధ్యక్షులుగా ఉంటూ అవార్డుల సెలక్షన్ కమిటీ మెంబరుగా కొనసాగుతున్నారు. నామానస పుత్రిక 'హెల్తుటాక్' పత్రికకు పబ్లిషింగ్ వెలుగైయున్నారు. ఈయన ఎప్పుడూ చిరునవ్వుతో నిరాడంబరంగా చిన్న పెద్ద తారతమ్యం లేకుండా నిత్య నూతనంగా కనిపిస్తూంటారు. ఆయన పోజిటివ్ థింకర్. ఆయన తన ఊర్లోనే జీవిస్తూ ఎందరో మన్ననలను పొందడం ఆనందదాయకం. ఆయన మంచి స్నేహ ప్రియులు. ఉపకారమే ప్రధాన ధ్యేయంగా గలవారు. ఉన్నది ఉన్నట్టు చెప్పడం ఆయన ప్రత్యేకత. అందుకే ఆయనకు శత్రువులు ఎక్కువ. అయినా మిత్రులకు కొదవలేదు. దేశం నలుమూలలా ఎందరో మిత్రులు ఆయనకున్నారు. అందులో నేనొకడిని. ఆయన భార్య సుగుణ నిజంగానే సుగుణాల రాశి. ఒక కూతురు సుధ (అమృతం), తాతా గౌతం ప్రసాద్ కుమారుడు మంచిగా చదువుకుంటున్నారు.

ఆయన ప్రసంగాలు ఎంతో సబ్జెక్టుతో కూడి ఉంటాయి. ఆయన జాతీయ, రాష్ట్ర ప్రాంతీయ సెమినార్లలో పాల్గొన్నారు. ఆయన స్థాపించి నిర్విరామంగా ప్రచురించ బడుతున్న జనమిత్ర - మంచి వాళ్ళను మిత్రుడుగా వెలుగొందుతుంది. ఆధునిక ప్రింటింగ్ మౌలిక వనరులు లేని యానాం నుండి 23 సంవత్సరాలుగా జనమిత్ర ఏ వారం క్రమం తప్పకుండా ప్రచురించబడడం గొప్ప విశేషం.

విష్ణుమూర్తి గారికుటుంబం ఆయురారోగ్యాలతో విరిసిల్లాలని ఆశిస్తూ.. 'సమాజ' శ్రేయోభిలాషులకు అభినందనలు.

**డా॥ శిరీష**
66-5-20,
అశోక్‌నగర్, కాకినాడ-3.

## డా॥ కర్రి 'శిఖామణి'

డా॥ కర్రి శిఖామణి అని పిలువబడే సంజీవరావు యానాం అంబేద్కర్ నగర వాస్తవ్యుడు. కర్రి సూర్యనారాయణ గారి కనిష్ఠ కుమారుడు. ప్రాథమిక విద్య, డిగ్రీ యానాంలో సాగింది. పి.జి. ఆంధ్రా యూనివర్సిటీలో తెలుగు పాఠ్యాంశంతో సాగింది. అనంతరం పి.హెచ్.డి. చేసి తెలుగు విశ్వ విద్యాలయం రాజమండ్రి ప్రస్తుతం హైదరాబాద్ లో పనిచేస్తున్నారు. "మువ్వలచేతికర్ర" కవితా సంపుటితో సాహితీ లోకం గుర్తింపుపొందిన శిఖామణి ఎన్నో అవార్డులు పొందారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు యన్.టి. రామారావు గారు, చంద్రబాబునాయుడు గారు, ఇప్పుడు వై.యస్. రాజశేఖర రెడ్డి గారి చేతులమీదుగా అవార్డులు స్వీకరించారు.

దళిత సాహిత్య శిక్షణా తరగతులు హైదరాబాద్‌లో నిర్వహించి దళిత సాహిత్య సేవ చేసారు. 2001 లండన్‌లో జరిగిన 2వ ప్రపంచ దళిత రచయిత మహా సభలకు హాజరయి తన కవితా సంపుటికి ఆంగ్ల అనువాదాన్ని అక్కడ ఆవిష్కరించారు. వీరి సాహిత్య ప్రతిభకు మరిన్ని అవార్డులు రావలసి ఉంది.

ఆంధ్ర దేశం గర్వపడే స్థాయికి ఎదిగిన సంజీవరావు మరింత పైకి ఎదగాలని యానాం అంబేద్కర్ నగర ప్రజలు ఆశిస్తున్నారు.

○◯○

# 'సమాజ'దేవో భవ... సహృదయ దీప్తి...

ప్రేమతో పలకరింపు, సేవతో సహకరింపులే సహృదయ దీప్తులు. సంఘజీవులుగా సమాజ భావన లేకుంటే మనం ఒంటరిలమే. నీతి రీతుల జాతిహితముతో సంఘటిత జీవనమే సంఘబలం. వ్యక్తిలో వ్యక్తిత్వ ఉద్దీపనే, వ్యవస్థ ఉత్తేజం.

శాంతితత్వాల్ని, జ్ఞానమార్గాల్ని, ధర్మ-కర్మల్ని చాటిన హైందవ ఖ్యాతితో భారతీయతే భవ్యమార్గం, విశ్వఆదర్శం. కాలం మార్పుల్ని స్వాగతిస్తూ, సమాజ మేలు కోరి... మేలుకోవడం, జాతికి మేలు కాగలదు. ఏకేశ్వరోపాసన ఏకత్వంనకు మేలైన మార్గం.

మానవుడిలో మాధవుడిని చూడమన్న అధ్యాత్మిక శోభ మనది. నిమ్న కులాల విద్య, విజ్ఞాన వికాసంలే సామాజిక అసమానతలకు మందు అవ్వాలి. భారతీయతకు భవ్యమార్గాన్ని అందివ్వాలన్న సద్భావనయే **'శ్రీ దీన పోషక సమాజం'** ను ధీర జనహితంగా, **నూరు వసంతాల** ఘన మార్గంలో నిల్పింది. అంతరంగ చైతన్యంకు తరతరాల అంతరంలో నిరంతర వెలుగు నివ్వాలి. అహింసావాదులుగా, శాంతి సహనశీలులుగా మనం పరమ హంసలమవ్వాలి. మనం నిలబడి, బలపడి, విభేద ద్వేషాలను విస్మరించి, బుద్ధి వికాస పథంలో ముందుకు సాగాలి. చరిత్ర సుఖదు:ఖాల్ని అలల ముద్రల్లా కడుపులో దాచుకున్న సమాజమూ మహా సముద్రమే. అనుభూతి తరంగాల్ని అక్షర ప్రబోధినిగా, జ్ఞాపకాల జ్యోతిగా అందుకోవడం ఒక దివ్యానుభవమే, సామాజిక జ్ఞానమే.

దరిద్ర నారాయణుల సేవ - మనుష్య యజ్ఞంగా, దానధర్మాలను సత్కర్మలుగా చాటింది మన వేదభూమి. నైతిక విలువలతో కార్యసాధకులం కావడమే మానవాళికి మంగళదాయకం. సమాజ భావన, సమసాధనలతోనే వ్యవస్థ అవస్థల్ని దూరం చెయ్యగలం. అందరం, స్నేహ సౌహార్ద్రతల ఉనికిని చాటుతూ, ధీరచిత్త - జ్ఞాన దీప్తిగా సమాజం వెలగాలి. విద్యుక్త ధర్మం మానవ విధి. అదే సమాజనిధి. సమాజ భక్తితో సుమనస్వి, **మిత్రశ్రీ విష్ణుమూర్తి** సమర్పిస్తున్న ఈ అక్షర పత్రం, ప్రేమ పుష్పం, నిస్వార్ధ ఫలమే. హృదయ నిర్మలతతో, పూజ్యభావంతో ఇచ్చే కానుక చిన్నదవదు, సహృదయతకది మిన్ననే, సమాజంకది మన్ననే. నిస్వార్ధ భావన, నిష్కల్మష సహాయం వల్ల ఎంతో తృప్తి కలుగుతుంది. స్నేహం, సేవ, సత్‌సాంప్రదాయాల సంస్కృతీ వృద్ధితోనే జీవనం సుందరంగా, మానవలోకం ఆనందకరంగా సాగగలదు. చిత్తశుద్ధికి ధర్మబోధన శ్రేయం. గాయపరచినవే బోధపరుస్తాయన్నది చరిత్ర సృష్టించిన వారందరికీ తెల్సిన విషయం. మన మనసే మన చేతిలో అద్భుత దీపమన్న భావనే. ఆత్మ విశ్వాసంతో సమాజంలోకి నడిపిస్తుంది. సృష్టిలో భాగంగా మనలోని శక్తిని గుర్తించడమే జీవన సత్య సాధనమవుతోంది. అవసరమున్న వారిని ఆదుకోవడంలో కలిగే ఆనందాన్ని అందరూ అనుభవించాలనే ఆకాంక్షతో శుభాకాంక్షలు...

- **Ln. Dr.Vedula Sri Rama Sarma (Sirisha)**
Editor - Health Talk, Senior Correspondent - INDIAIN SIGHT National Weekly
Cell : 9866050220, E-mail : sirishavedula@gmail.com